ఆంజనేయ స్వామికి ఆకు పూజ

యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి సన్నిధి లో మంగవారం క్షేత్రపాలకుడు ఆంజనేయ స్వామి వారికి శాస్త్రోక్తంగా నాగ వల్లి దళార్చనలు కొనసాగాయి. విష్ణు పుష్కరిణి చెంత గల ఆంజనేయ స్వామికి అర్చక బృందం పురోహితులు భార్గవాచార్యులు, అర్చకులు కోమాండూరి ఫణీంద్ర ఆచార్యులు మాన్య సూక్త పటణాలతో అభిషేకం నిర్వంహించారు. సింధూరం వివిధ రకాల పూల మాలలతో, వెయ్యి ఒకటి తమలపాకులతో స్వామిని అలంకరించి సహస్ర నామ పటణాలతో నాగవల్లి దలార్చన నిర్వహిం చారు. ప్రధాన ఆలయంలో స్వయంభూలను కవచం మూర్తులను పూజించిన అర్చకులు మండపంలో ఉత్సవమూర్తులకు అభిషేకించి అర్పించారు. పాతగు ట్టలో ఆంజనేయ స్వామికి ఆకు పూజ నిర్వహించారు. అనుబంధ రామలింగే శ్వరుడిని కొలిచి చర మూర్తులను పంచామృతాలతో అభిషేకించి బిల్వ పత్రాలతో అర్పించారు.

సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
18 వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
బుధవారం 05, మార్చి 2025 పేజీలు - 8

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

ఇంటర్మీడియేట్ విద్యార్థినీలు మంచిగా పరీక్షలు రాయాలి

పదవ తరగతి విద్యార్థినీలపై ప్రత్యేక శ్రద్ధ ఉంచాలి

కళాశాల, పాఠశాలను ఆకస్మికంగా సందర్శించిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్

చివ్వెంల, మేజర్‌న్యూస్ ః విద్యార్థులకి నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ తేజస్‌నంద్ లాల్ పవార్ అన్నారు. మంగళవారం ఐలాపురంలోని చివ్వెంల ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ కళాశాల, పాఠశాలను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వంట గదిని సందర్శించి, స్టాక్ రిజిస్టర్‌ని పరిశీలించి, మెను ప్రకారం విద్యార్థినీలకు భోజనం వడ్డించాలని సిబ్బందికి సూచించారు. స్టాఫ్ హాజరు పట్టికని పరిశీలించి ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలన్నారు. ఇంటర్మీడియట్ విద్యార్థినీలతో మాట్లాడుతూ బుధవారం నుండి జరగబోయే వార్షిక పరీక్షలలో భయపడకుండా బాగా రాసి మంచి మార్కులు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. మెను ప్రకారం భోజనం వడ్డిస్తున్నారా అని విద్యార్థినిలను అడిగి తెలుసుకున్నారు. పదవ తరగతి పరీక్షలలో విద్యార్థులు బాగా చదివి మంచి మార్కులు తెచ్చుకోవాలని అలాగే ఉపాధ్యాయులు కూడా విద్యార్థుల కొరకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, చదువులో వెనుకబడిన వారిపై ప్రత్యేక శ్రద్ధపెట్టి వారిని ప్రోత్సహించి జిల్లాలో ఉత్తీర్ణత శాతం పెంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ దుర్గాభవాని, వైస్ ప్రిన్సిపాల్స్ షభానా, కావ్య, వార్డెన్ లలిత, ఉపాధ్యాయురాలు, సిబ్బంది పాల్గొన్నారు.

నీట్ ప్రవేశ పరీక్ష కోసం పాఠశాలలను పరిశీలించిన కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్లగొండ రూరల్, మేజర్‌న్యూస్ : మే 4న నిర్వహించనున్న నీట్ ప్రవేశ పరీక్షకు పరీక్ష కేంద్రాల ఏర్పాటు విషయమై జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి మంగళవారం నల్గొండ జిల్లా కేంద్రంలోని పలు పాఠ శాలలను పరిశీలించారు. నల్గొండ జిల్లా కేంద్రంలోని చర్లపల్లి వద్ద ఉన్న విపస్య పాఠశాల, అలాగే మీర్ బాగ్ కాలనీలో ఉన్న నల్గొండ పబ్లిక్ పాఠశాలల్లో నీట్ పరీక్ష కేంద్రాల ఏర్పాటు కై మౌలిక వసతులను సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. కాగా నల్గొండ జిల్లాలో 5 నీట్ పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయనుం డగా, ఈ పరీక్ష కేంద్రాలలో నీట్ అభ్యర్థులు పరీక్షలు రాసేందుకు అవసరమైన టేబుల్లు, వెంటిలేషన్, టాయిలెట్లు, మిగతా 2లో

ఈనెల 5 నుండి 25 వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు

జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో

ఈ నెల 5వ తేది నుండి 25 వరకు జరగనున్న ఇంటర్ పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాం చనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు శాఖ అన్ని రకాల పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా ఎస్పి ఒక ప్రకటనలో తెలిపారు. నల్గొండ జిల్లాలో 57 పరీక్షా కేంద్రాలలో 28722 మంది విద్యార్థులు పరీక్షలు మిగతా 2లో

విద్యార్థుల్లో సాంకేతిక నైపుణ్యత పెంచేందుకు సృజన టెక్ ఫెస్ట్ దోహదపడుతుంది

ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ సిహెచ్ నర్సింహారావు

నల్లగొండ రూరల్, మేజర్‌న్యూస్ : విద్యార్థుల్లో సాంకేతిక నైపుణ్యాలను మెరుగు పరిచేందుకు, వారిలో ఉన్న సృజనాత్మ కతను వెలికితీయడానికి సృజన టెక్ఫెస్ట్ దోహదపడుతుందని నల్లగొండ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ సిహెచ్ నరసింహారావు అన్నారు. మంగళవారం ఆ కళాశాల ఆధ్వర్యంలో జరిగిన జిల్లా స్థాయి టెక్ ఫెస్ట్ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపల్ మాట్లాడారు. ఈ సృజన టెక్ ఫస్ట్‌లో నాలుగు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు పాల్గొన్న ట్లు స్పష్టం చేశారు. సూర్యాపేట మహిళా పాలిటెక్నిక్ కళా శాల సివిల్ అదేవిధంగా కంప్యూటర్ సైన్స్ విభాగాలు నాగార్జునసాగర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల నుండి సివిల్, కంప్యూటర్ సైన్స్ విభాగాలు తిరుమలగిరి పాలి టెక్నిక్ కళాశాల నుండి సివిల్ విభాగం పాల్గొనగా నల్లగొండ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల నుండి సివిల్ విభాగం కంప్యూటర్ సైన్స్ విభాగం విద్యార్థులు పాల్గొన్నట్లు తెలిపారు ఈ జిల్లా స్థాయి సృజన టెక్ టెస్టులో సివిల్ విభాగంలో ప్రథమ స్థానాన్ని సూర్యాపేటప్రభుత్వమహిళా కళాశాల విద్యార్థులు దక్కించుకోగా ద్వితీయ స్థానాన్ని నాగార్జునసాగర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు దక్కించుకున్నారు. కంప్యూటర్ సైన్స్ విభాగంలో నల్లగొండ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు ప్రథమ స్థానాన్ని పొందగా ద్వితీయ స్థానాన్ని ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల సూర్యాపేట విద్యార్థులు దక్కించుకున్నారు. జిల్లా స్థాయిలో నిర్వహించిన టెక్ఫెస్ట్ ప్రథమ ద్వితీయ స్థానం దక్కించుకొని రాష్ట్రస్థాయికి

ఎంపికైన విద్యార్థులను ఆయన ప్రత్యేకంగా అభినందిం చారు. రాష్ట్రస్థాయిలో మరింత సృజనాత్మకత ప్రదర్శించి మెరుగైన స్థానం దక్కించుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశా రు. ప్రభుత్వ నల్లగొండ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్రస్థాయి టెక్నోస్టో పాల్గొనడానికి కావలసిన వనరులు సమకూర్చడంలో తాను ఎప్పటికీ ముందు ఉంటానని ప్రిన్సిపాల్ హామీ ఇచ్చారు ఈ కార్యక్ర మంలో సివిల్ విభాగం జిల్లా కోఆర్డినేటర్ విజయ శారద కంప్యూటర్ సైన్స్ విభాగం జిల్లా కోఆర్డినేటర్ మాధురి, హెచ్ఓడిలు అధ్యాపకులు పాల్గొన్నారు.

నీట్ ప్రవేశ పరీక్ష కోసం పాఠశాలలను పరిశీలించిన కలెక్టర్ ఇలా త్రిపాఠి

(మొదటిపేజీ తరువాయి)

తదితర మౌలిక సదుపాయాలను జిల్లా కలెక్టర్ పరిశీలించగా, పట్టణంలోని ఎస్పి ఆర్, నారాయణ, అరబిందో తదితర పాఠశాలలను సైతం పరిశీలించాలని ఆర్డిఓ ను ఆమె ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వై.అశోక్ రెడ్డి పై మూడు పాఠశాలలను తనిఖీ చేసి అక్కడ ఉన్న మౌలిక సదుపాయాలను పరిశీలించారు. నల్గొండ ఆర్డిఓ వై.అశోక్ రెడ్డి, డిఇఓ భిక్షపతి, నీట్ పరీక్షల లైజనింగ్ ఆఫీసర్ పార్థసారథి, తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

ఈనెల 5 నుండి 25 వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు

(మొదటిపేజీ తరువాయి)

రాయసున్నారని తెలిపారు. ఈ పరీక్షా కేంద్రాల వద్ద 163 బి.ఎన్.యస్.యస్ (144 సెక్షన్) అమలులో ఉంటుందని తెలిపారు. పరీక్ష కేంద్రాల సమీపంలో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్స్, ఇంటర్ నెట్ సెంటర్స్, చుట్టుపక్కల లౌడ్ స్పీకర్లు, మూసి వేయాలని అన్నారు. పరీక్ష సెంటర్స్ వద్ద నుండి 500 మీటర్ల వరకు ప్రజలు గుమిగూడ వద్దుని అన్నారు. పరీక్షలకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు హాల్ టికెట్ నందు పొందుపరిచిన విధంగా సమయానికి చేరుకోవాలని అన్నారు. అభ్యర్థులు తమవెంట పరీక్షా హాల్‌లోకి సెల్ ఫోన్లు, ట్యాబ్, పెన్‌డ్రైవ్, బ్లూటూత్, ఎలక్ట్రానిక్ వాచ్, కాలిక్యులేటర్లు, వాలెట్లు, వంటివి తీసుకువెళ్లడానికి అనుమతి ఉండదని చెప్పారు. పరీక్ష కేంద్రంలోకి వెళ్లేముందే ప్రధాన గేట్ వద్ద తనిఖీలు నిర్వహించే పోలీసు వారికి సహకరించగలరని పేర్కొన్నారు.

మంత్రి ఉత్తమ్ సహకారంతో ఆదర్శవంతమైన వార్డుగా తీర్చిదిద్దుతా

– మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి

హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్: రాష్ట్ర నీటిపారుదల,పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహాయ సహకారాలతో 3వ వార్డును ఆదర్శవంతమైన వార్డుగా తీర్చిదిద్దుతానని మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి అన్నారు. మంగళవారం మున్సిపాలిటి పరిధిలోని 3వ వార్డులో జరుగుతున్న డ్రైనేజీ నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టన్నున్నామని,ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు పనిచేయడం చేయడం జరుగుతుందన్నారు.

మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను అరికట్టాలి

హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్: మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అరికట్టాలని జాతీయ మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు ఉస్తేల సృజన డిమాండ్ చేశారు.మంగళవారం స్థానిక అరుణ అసఫ్ అలీ భవన్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆమె పాల్గొని మహిళా సమాఖ్య జెండాను ఆవిష్కరించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ ఆత్మగౌరవం మహిళల జన్మ హక్కు అని దాతృత్వం కాదని,ఆత్మగౌరవం కోసం పోరాడుదామన్నారు. ఫాస్ట్‌ట్రాక్ కోర్టుల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు.జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు

ఉపతల కోటమ్మ,దేవరం మల్లీశ్వరీలు మాట్లాడుతూ చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ బిల్లు రెండుసార్లు ఆమోదం పొందిన అమలుకు నోచుకోలేదని, వెంటనే అమలు చేయాలని, అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్‌కార్డులు ,పించన్లు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. పానుగంటి పద్మ, సుందరి పద్మ, చింతకుంట్ల విజయ,బండి ప్రమీల,లలితలను శాలువాలతో సన్మానించారు.మహిళా సమాఖ్య పట్టణ కార్యదర్శి యల్లావుల ఉమా అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో దేవరం లక్ష్మీ, అంజలి, ఇందిరాల సంధ్యా,జాహ్నవి, మీరా,పుష్పమ్మ, జానకమ్మ,నాగమణి, కంబాల పద్మ, సంధ్య,విశాలి, నాగలక్ష్మీ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో శ్రీపాల్‌రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ స్వీట్ల పంపిణీ

మేళ్లచెర్వు,మేజర్‌న్యూస్: ఇటీవల జరిగిన ఉమ్మడి నల్లగొండ,వరంగల్,ఖమ్మం జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో విడుదలైన ఎన్నికల ఫలితాల్లో శ్రీపాల్‌రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు స్వీట్లు పంచుకుని ఆనందాన్ని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు శ్రీపాల్‌రెడ్డికి అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో మండల పిఆర్టీయూ అధ్యక్షులు నాగేళ్ల నరసింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి కోటేశ్వరరావు, సహాయ కార్యదర్శి రవి, రాష్ట్ర కార్యదర్శి దుస్తుల సైదిరెడ్డి, మోహన్‌రెడ్డి, శైలజ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఎస్సీసెల్ గ్రామ కమిటీలు

నేరేడుచర్ల,మేజర్ న్యూస్: మండల పరిధిలోని అనిన గ్రామాలలో ఈ నెల 10 నుండి కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ గ్రామకమిటీలను నిర్వహించడం జరుగుతుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొణతం వెంకటరెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు వుట్కూరి సైదులు అన్నారు. మంగళవారం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ఎస్సీ సెల్ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్,ఎంపిటిసి,జడ్‌పిటిసి అన్ని గ్రామాల అభ్యర్థులను గెలిపించుకుంటామని, వారి గెలుపు కోసం పూర్తిస్థాయిలో కృషి చేస్తామని వారన్నారు.కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కట్టా రామారావు, పెదపంగ అజయ్,పెదపంగ ప్రవీణ్, సిద్ధపంగ ఆర్‌కె, పాండునాయక్, పల్లె భాస్కర్, కోడిరెక్క పవన్, మచ్చ గోపాల్, దార వెంకటేష్, పాతకోటి రత్నం, పల్లె నగేష్ పాల్గొన్నారు.

గిరిజన నాయకుడి పై కాంగ్రెస్ నాయకుల దాడిని ఖండిస్తున్నాం

నేరేడుచర్ల,మేజర్‌న్యూస్: నియోజకవర్గ పరిధిలోని గరిడేపల్లి మండలం రేగులగడ్డ తండాకు చెందిన బిఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచ్ బానోతు వెంకటేశ్వర్లునాయక్ మీద కాంగ్రెస్ నాయకుల దాడిన ఖండి స్తున్నామని, కాంగ్రెస్ పార్టీ నాయకుడిపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ పార్టీ ఎస్టీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు లావుడ్యా శ్రీనునాయక్ డిమాండ్ చేశారు. మంగళవారం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆపార్టీ గిరిజన,దళిత నాయకులతో కలసి ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.కాంగ్రెస్ ప్రభుత్వ దౌర్జన్యాన్ని, దుర్మార్గాన్ని ఖండిస్తున్నామని, కాంగ్రెస్ పార్టీ నాయకులను ఎదుర్కొనేందుకు పార్టీ తరపున వారికి అండగా ఉంటామన్నారు. మళ్లీ అధికారంలోకి బిఆర్ఎస్ ప్రభుత్వం వస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు బిఆర్ఎస్ కార్యకర్తలపై దాడులు చేస్తే ఊరుకోమన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఎస్టీ హక్కుల కోసం పార్టీ తరపున పోరాటానికి సిద్ధంగా ఉన్నామన్నారు.కార్యక్రమంలో బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు రాపోలు నవీన్‌కుమార్,లంకెపల్లి నాగార్జున,మాలోతు శంకర్ నాయక్, అశోక్ నాయక్, రామ్‌సైదులు, బచ్చలకూరి నాగశేఖర్,ఇంజమూరి రాజేష్, బానోతులు బాలకృష్ణనాయక్,అభినాయక్,అజ్మీరా శ్రీరామ్ నాయక్ పాల్గొన్నారు.

ప్రమాదాల నుండి ప్రజలను కాపాడాలి

నేరేడుచర్ల,మేజర్‌న్యూస్: ప్రజలను ప్రమాదాల నుండి కాపాడాలని బిజెపి పట్టణ అధ్యక్షులు కొణతం నాగిరెడ్డి అధికారులను కోరారు. మంగళశారం స్థానిక బిజెపి కార్యాలయంలో జరిగిన పార్టీ ముఖ్య నాయకుల సమావే శంలో ఆయన మాట్లాడారు. మున్సిపాలిటి పరిధిలో ఇటీవల ఏర్పాటు చేసినటువంటి స్పీడ్ బ్రేకర్ల రంగు రోడ్డు రంగులో కలసి పోవడంతో వాహన చోదకులకు, పాదాచారులకు ప్రమాదాలు తలెత్తుతున్నాయి అన్నారు. ఆ మార్గంలో ప్రయాణించే ప్రయాణికులకు సైతం స్పీడ్ బ్రేకర్స్ అసలు గుర్తించటానికి వీలు లేకపోవడంతో వాహనాల పై నుండి పడి కిందపడటం జరిగిందన్నారు.సంబంధిత అధికారులు స్పీడ్ బ్రేకర్లకి చీకట్లో సైతం గుర్తించదగ్గ రంగులు వేసి ప్రజలను ప్రమాదాల భారి నుండి కాపాడాలని కోరారు.కార్యక్రమంలో బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు జూలూరి అశోక్,ఉరిమళ్ల రాధాకృష్ణ, బాల వెంకటేశ్వర్లు, సంకలమద్ది సత్యనారాయణరెడ్డి, రాచకొండ శ్రీనివాస్, తాళ్ల నరేందర్‌రెడ్డి, మెట్టు శ్రీనివాసరెడ్డి, గంధం శావయ్య,కాంపెల్లి నారాయణరెడ్డి, నాగరాజు, శంకర్‌రెడ్డి, కాలం నాగయ్య, వెన్నం సురేష్ పాల్గొన్నారు.

డెక్కన్ సిమెంట్స్‌లో 54వ జాతీయ భద్రత వారోత్సవాల ఉత్సవాలు

పాలకవీడు, మేజర్‌న్యూస్ : మండలంలోని భహనీపురం గల డెక్కన్ సిమెంట్ పరిశ్రమలో 54వ జాతీయ భద్రతా వారోత్సవాల ఉత్సవాలను మంగళవారం పరిశ్రమ వైస్ ప్రెసిడెంట్ వర్క్స్, సెఫ్టీ కమిటీ చైర్మన్ ఎన్.శ్రీనివాసరాజు, సంస్థ చీఫ్ జనరల్ మేనేజర్ ఎస్.నాగమల్లేశ్వరరావు, సేఫ్టీ కమిటీ జనరల్ సెక్రటరీ పిఎస్ రావులు సంయుక్తంగా జెండా ఎగురవేశారు. పరిశ్రమ కార్మికులు,సిబ్బందితో జాతీయ గీతాలాపన చేసి భద్రతా చేసి వారోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సంస్థ వైస్ ప్రెసిడెంట్ ఎన్.శ్రీనివాస రాజు, చీఫ్ జనరల్ మేనేజర్ నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ 2025 సంవత్సరపు జాతీయ భద్రతా నినాదం అయిన వికసిత్ భారత్‌కు భద్రతా, క్షేమం చాలా కీలమని వివరించారు. నవీకరిస్తున్న మార్పు, చేర్పులతో కూడిన భద్రతా విధానాలను పాటిస్తూ, జీవో ఇన్సిడెంట్ కర్మాగారంగా డెక్కన్ సిమెంట్ పరిశ్రమ పేరు తెచ్చుకుందన్నారు. పని ప్రదేశాలలో, రోడ్లపై క్రమశిక్షణతో భద్రతను పాటిస్తూ తమతో పాటు అందరి కుటుంబాలను సురక్షితంగా ఉంచేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్మికులందరూ కలిసి భద్రతా నినాదాలతో కర్మాగారం అంతటా ర్యాలీ నిర్వహించారు. 54వ జాతీయ భద్రతా వారోత్సవాలను పురస్కరించుకుని పరిశ్రమ యజమాన్యం కార్మికులందరికి స్వీట్లను పంపిణీ చేయడం జరిగింది.

విద్యార్థినిలు కష్టపడి చదివి జీవితంలో ఎదగాలి

రాంరెడ్డి సర్వోత్తంరెడ్డి

సూర్యాపేట, మేజర్‌న్యూస్ : విద్యార్థినిలు కష్టపడి చదివి జీవితంలో ఎదగాలని ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తం రెడ్డి, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి, టిపిసిసి సభ్యులు కొప్పుల వేణారెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలోని షెడ్యూల్ బాలికల సంక్షేమ హాస్టల్‌లో సూర్యాపేట కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఆదేశాల మేరకు సువెన్ ఫార్మా కంపెనీ వారి సహకారంతో అభివృద్ధి పనుల క్రింద సియస్ఆర్ (కార్పోరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటి) నిధుల నుండి పది లక్షల రూపాయల వ్యయంతో నిర్మాణం చేపట్టనున్న హాస్టల్ ప్రహరిగోడ నిర్మాణానికి ముఖ్య అతిథులుగా రాంరెడ్డి సర్వోత్తం రెడ్డి, వేణారెడ్డి, సువెన్ ఫార్మా అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ రమేష్ బాబులు శంకుస్థాపన చేశారు. అనంతరం హాస్టల్ విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించి వారి సమస్యలను అడిగి తెలుసుకొని విద్య గురించి వివరించి, నాయకత్వం పక్కన పెట్టి కొద్దిసేపు ఉపాధ్యాయునిగా కొనసాగి విద్యార్థులకు చదువు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి లత, హెచ్‌ఆర్ హెడ్ వెంకటరమణ, డిప్యూటి మేనేజర్ సైదులు, పివి రమణ, ఎంవి రమణ, ఫెసిలిటీస్ మేనేజర్ జీవన్ నాయక్, కృష్ణ కెవిపిఎస్ ప్రధాన కార్యదర్శి కోట గోపి, హాస్టల్ వార్డెన్ జోష్ణ, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కక్కిరేణి శ్రీనివాస్, అంజద్‌అలీ, బైరు శైలేందర్, రహీం, ఆయుబ్‌ఖాన్, పోలగాని బాలు, కుంభం రాజేందర్, సాయినేత తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలి : ప్రధాన కార్యదర్శి కే రాజి రెడ్డి

కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :టి జి ఎస్ ఆర్ టి సి ఎస్ డబ్ల్యూ యు ఐ ఎన్ టి యు సి హైదరాదాద్ రీజినల్ కౌన్సిల్ సమావేశం టీఎస్ రెడ్డి అధ్యక్షతన మంగళవారం ఐఎన్టీయుసీ ఆఫీస్ నారాయణగూడలో జరిగింది. ఈ సమావేశానికి కె.రాజిరెడ్డి ప్రధాన కార్యదర్శి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రేస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కార్మికుల పెండింగ్ సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ రావడం శుభ పరిణామన్నారు. 2013 నుండి పెండింగ్ లో ఉన్న వేతన సవరణ బాండ్ల డబ్బులు చెల్లించడాన్ని 1 ఏప్రిల్ 2017 నుండి పెండింగ్ లో ఉన్న వేతన సవరణ అమలు చేయడాన్ని , కారుణ్యనియామాకాలు మరియు మెడికల్ అన్ ఫిట్ అయిన వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగాలు ఇవ్వడానికి స్వాగతిస్తున్నామన్నారు. సిసిఎస్ సమస్య పరిష్కరించాడాన్ని, ఈపీఎఫ్ నుండి వచ్చిన డిమాండ్ నోటీసుల కు డబ్బులు చెల్లింపులు జరుగుతున్నాయి అన్నారు. నిలిపి వేసిన ఫెస్టివల్ అడ్వాన్స్ పెంచి చెల్బంచడాన్ని స్వాగతిస్తూ, కాంగ్రేస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫేస్టోలో పెట్టి యూనియన్ల వునరుద్దరణ ,ఆర్టీసీనీ ప్రభుత్వంలో విలీనం. రిటైర్ అయిన వారికి టెర్మినల్ బెనిఫిట్స్ తో పాటు 2017 వేతన సవరణ ఫిక్షేషన్ చేసి అరియర్స్ చెల్లించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.విద్యుత్ బస్సుల పథకంలో మార్పులు చేసి ఆర్టీసీలకే సబ్సీడి రాయితీలు ఇచ్చి డ్రైవర్ల గ్యారేజి సిబ్బందికి న్యాయం చేయాలని అన్నారు .ఆర్టీసీలో ఔట్ సోర్సింగ్ విధానాన్ని రద్దు చేసి రెగ్యులర్ నియాకాలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్మికులపై పెంచుతున్న పనిభారాలను తగ్గించాలి, వేధింవులు కక్షసాందింవులు అక్రమ సస్పెన్షన్లను ఆపాలన్నారు. సమస్యలు 24 మార్చి2025 లోవు పరిష్కారించాలని అటు ప్రభుత్వానికి మరియు ఆర్టీసీ యాజమాన్యానికి అప్పిల్ చేశారు. అబ్రహాం వైస్ చైర్మన్ మాట్లాడుతు 25 మార్చి2025 నాడు డా:సంజీవ రెడ్డి జాతీయ అద్యక్షులు ఐఎన్టీయుసి అద్యక్షతన జరుగుతున్న రాష్ట్ర విస్తృఎత స్తాయి జనరల్ బాడి మీటింగ్ ను విజయవంతం చేయాలని పిలువు నిచ్చారు. డి.గోపాల్ అడిషినల్ జనరల్ సెక్రటరీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మరియు ఆర్టీసీ యాజమాన్యం 24 మార్చి2025 లోవు సమస్యలు పరిష్కరించనిచో సమస్యల పరిష్కారానికి ఉద్యమ కార్యచరణ ప్రకటిస్తామని ప్రకటించారు .ఈసమావేశంలో బి.యాదయ్య. జి.క్రిష్ణగౌడ్,జియాఉద్దిన్ రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గన్నారు. ఈ సమావేశంలో గ్రేటర్ హైదరాబాద్ జోనల్ కార్యదర్శి జోన్లోని 25 డిపోల నుండి అధిక సంఖ్యలో కార్మికులను హాజరయ్యే విధంగా చూస్తానని హామి ఇచ్చారు మైదిపట్నం డిపో కార్యదర్శి దినేష్, ఫలక్ నుమ డిపో కార్యదర్శి రివీందర్,ఇబ్రహీంపట్నం డిపో అధ్యక్షులు షిరాజ్, కాచిగూడ నుండి కుఫిన్,ముషీరాబాద్ నుండి లింగస్వామి, హయత్ నగర్ 1 నుండి దశరధ హయత్ నగర్ 2 నుండి ఎస్.జె.యం.రెడ్డి పర్వతాలు,బాల్ రాజ్ పాల్గొన్నారు.

బిఎన్‌రెడ్డినగర్ ఎస్.ఎఫ్.సి కాలనీలో వనస్థలిపురం స్వర్ణకారుల సంక్షేమ సంఘం నూతన భవన నిర్మాణానికి శంఖుస్థాపన

ముఖ్య అతిధిగా పాల్గొన్న కటికరెడ్డి అరవింద్‌రెడ్డి

వనస్థలిపురం,మేజర్‌న్యూస్:బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని సెల్ఫ్ ఫైనాన్స్ కాలనీలో వనస్థలిపురం స్వర్ణకారుల సంక్షేమ సంఘం వారు నూతనంగా నిర్మిస్తున్న భవన నిర్మాణ శంఖుస్థాపన కార్యక్రమంలో బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ బి.ఆర్.ఎస్ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్‌రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. స్వర్ణకారుల సమస్యల పరిష్కారం కోసం తన వంతుగా కృషి చేస్తానని ఈ సందర్భంగా అరవింద్‌రెడ్డి వారికి హామీ ఇచ్చారు. వృత్తి పరంగా ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం విషయంలో అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ ఎనాయకులు మాధవరం నర్సింహ్మారావు, ముద్దగౌని సుమన్‌గౌడ్, నక్క వెంకటస్వామి యాదవ్, రషీద్, చేపూరి శంకర్, బోయపల్లి శ్రీ కాంత్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, కొంగరి నరేష్, సెల్ఫ్ ఫైనాన్స్ కాలనీ అధ్యక్షులు వెంకట్‌రెడ్డి, జనరల్ సెక్రటరీ నిట్టు కృష్ణ, వెంకటేశ్వర కాలనీ అధ్యక్షులు కృష్ణ, పాపిరెడ్డి కాలనీ అధ్యక్షులు శ్రీ శైలం, వనస్థలిపురం స్వర్ణకారుల సంఘం అధ్యక్షులు కన్నెకంటి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు కన్నెకంటి సాంబమూర్తి, ప్రధాన కార్యదర్శి ముప్పవరం నర్సింహ్మాచారి, సహాయ కార్యదర్శి మారోజు బ్రహ్మాచారి, కోశాధికారి మిట్టపల్లి సాయికుమార్, ప్రచార కార్యదర్శులు బాణాల కిషన్, రామచంద్రోజు ప్రవీణ్‌చారి, కార్యవర్గ సభ్యులు చెన్నోజు సుభాష్, మేడోజు నవీన్‌చారి, పిన్నోజు మల్లేష్‌చారి, చింతల చెర్వు సందీప్‌చారి, తుడిమిల్ల కుషకుమార్, సలహాదారులు కొండపల్లి గిరిబాబు, చెన్నోజు శ్రీ హరిచారి, సభ్యులు లక్ష్మినారాయణ, భద్ర, భూషణ్‌చారి, మహేష్‌చారి, రవిచారి తదితరులు పాల్గొన్నారు.

విద్యతోనే మంచి గుర్తింపు

ఘనంగా బావు సేవాశ్రమం 77 వ్యవస్థాపక దినోత్సవం

చార్మినార్, మేజర్ న్యూస్:సమాజంలో విద్యతోనే మంచి గుర్తింపు లభిస్తుందని, బాలికలు మంచి క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని జియాగూడ డివిజన్ కార్పొరేటర్ దర్శన్ అన్నారు. దూద్బౌలిలోని బావు సేవాశ్రమం డబ్బై ఏడవ వ్యవస్థాపక దినోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా విచ్చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ దర్శన్ మాట్లాడుతూ బావు సేవాశ్రమంలో నడుస్తున్న విద్యా సంస్థలలో చదువుకున్న ఎంతో మంది ఉన్నత రంగాలలో ఉన్నారని తెలిపారు. బాలిరలు బాగా చదువుకుని బావు సేవాశ్రమందు, తల్లి దండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆయన కోరారు. బావు సేవాశ్రమం అధ్యక్షులు సి.అశోక్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ గత సంవత్సరం పదివ తరగతి పరీక్షలలో కస్తూరిబా బాలికల హైస్కూల్, బావు పబ్లిక్ హైస్కూల్లో వంద శాతం విద్యార్థులు ఉత్తీర్ణులు అయ్యారని తెలిపారు. వరకట్నం వివాహాలు జరగటమే బావూ సేవాశ్రమం ఉద్దేశ్యమని ఆయన తెలియజేశారు. పూర్వ విద్యార్థులను కార్యక్రమంలో సన్మానించారు. బాలికలు ప్రదర్శించిన సాంస్కృఎతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో బావు సేవాక్రమం ప్రతినిధులు కె.బాలక్రిష్ణ, కె.నాగేశ్వరరావు, విజయ్ పాల్ పాండేతో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆల్ ది బెస్ట్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 4) :
మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలో ఇంటర్మీడియట్ ఫస్ట్, సెకండ్ ఇయర్ పరీక్షల ఏర్పాట్లు పూర్తయ్యాయి. పరీక్షలు ఈ నెల 5వ తేది నుంచి 25 తేదీ వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు జరుగుతాయి. విద్యార్థులను ఉదయం 8.15 గంటల నుంచే పరీక్షా హాల్లోకి అనుమతిస్తారు. అయితే, 9 గంటల తర్వాత ఒక్క నిమిషం ఆలస్యమైనా అనుమతి ఉండదని అధి కారులు స్పష్టం చేశారు.లక్షకు పైగా విద్యార్థులు పరీక్షలకు హాజరు :2024-25 సంవత్సరానికి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో 1,26,423 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు.

40వ వార్షిక వసంతోత్సవం!ఃశ్రీశాంతికృష్ణ సేవాసమితి

ముషీరాబాద్/రవీంద్రభారతి.మేజర్ న్యూస్ఃు విశ్వకళావైభవం శీర్షికన శ్రీశాంతికృష్ణ సేవాసమితి(వరంగల్‌జిల్లా పర్వతగిరి మండలం చౌటపల్లి గ్రామం) 40వవార్షికోత్సవాన్ని(వసంతోత్సవం)రవీంద్రభారతిలో ఘనంగా నిర్వహించారు. అంతర్జాతీయంగా ఈ సంస్థ తెలంగాణకీర్తిపతాకాన్ని ఎగురవేసిందని సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు 'విశ్వకళావిరాట్' డా.శాంతికృష్ణఆచార్య ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ మహోత్సవంలో కళాకారులతో పాటు వివిధ రంగాలలో విశిష్టసేవలను అందించిన ప్రతిభావంతులను ఘనంగా సత్కరించారు. డా.వరప్రసాద్(అమెరికా),ఏ.వద్మాచారి, డా.కిరణ్‌కుమార్, మద్దూరి ఆదిత్యశర్మ, కే.కృష్ణారెడ్డి, బొనిగి ఆనందయ్య, పి.శ్రీనివాస్ ఆచారి, వింజరపుగోవిందరావు, డా.శ్రావణి, డా.శ్వేత తదితరులను ఈ వేదుకలోఘనంగా సత్కరించారు. బాలల సంప్రదాయ నృత్యాలు అలరించాయి.సంస్థ 4 దశాబ్దాలుగా సాధించిన విజయాలను, వివిధ రాష్ట్రాల్లో , దేశాల్లో ఇచ్చినప్రదర్శన వివరాలను డా.శాంతికృష్ణఆచార్య సోదాసహరణంగా వివరించారు. ఇది 1100వ కార్యక్రమమని తెలిపారు.

హైదరాబాద్‌లో విశ్వం ఎడ్‌టెక్ 18వ స్కిల్ కార్నివాల్ - విద్యార్థులకు అంతర్జాతీయ వేదిక

ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : హైదరాబాద్‌లో విశ్వం ఎడుటెక్ ఆధ్వర్యంలో 18వ స్కిల్ కార్నివాల్ ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఎన్ ఈ పి 2020 ప్రకారం ఫైనాన్షియల్ లిటరసీ, ఎంటర్ప్రెన్యూర్షిప్ ప్రోగ్రామ్ ప్రారంభించబడింది. మాజీ పబ్లిక్ అడ్మినిస్ట్రేటర్ మరియు లోక్ సత్తా పార్టీ వ్యవస్థాపకుడు డాక్టర్ జయ ప్రకాష్ నారాయణ (ఐఎఎస్) ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ పోటీలో ఐదు రాష్ట్రాల 7,000 పాఠశాలల నుండి ఎంపికైన 300 మంది విద్యార్థులు అబాకస్, వేద గణిత, స్పెల్లింగ్ బీ విభాగాల్లో పాల్గొన్నారు. ఎంపిక ప్రక్రియలో పాఠశాల స్థాయిలో 5 లక్షల మంది, జిల్లా స్థాయిలో 800 మంది, రాష్ట్ర స్థాయిలో మరో 800 మంది విద్యార్థులు పాల్గొన్నారు. విశ్వం ఎడుటెక్ సీఈఓ హరి చరణ్ మాట్లాడుతూ, జాతీయ స్థాయి విజేతలను అంతర్జాతీయ పోటీలకు పంపించి, వారి నైపుణ్యాలను ప్రదర్శించేందుకు ప్రపంచ వేదికను అందించనున్నట్లు తెలిపారు. ఎం ఈ పి 2020లో భాగంగా ఆర్థిక అక్షరాస్యత, వ్యాపార నైపుణ్యాల ప్రాధాన్యతను డాక్టర్ జయ ప్రకాష్ నారాయణ నొక్కి చెప్పారు. కంపెనీ వ్యవస్థాపకుడు పి.పి.ఆర్. ప్రసాద్ మాట్లాడుతూ, 21వ శతాబ్దపు నైపుణ్యాలను అభివృద్ధి చేయడానికి ఎన్ ఈ పి 2020 నైపుణ్య ప్రోగ్రామ్ ద్వారా పాఠశాలలతో భాగస్వామ్యాన్ని పెంపొందిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం 17 ఫ్రాంచైజీలు కలిగి ఉన్న విశ్వం ఎడుటెక్, మూడు సంవత్సరాల్లో 100కి పైగా ఫ్రాంచైజీలు ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది.

సంవత్సరకాలంగా అద్దె చెల్లించలేదు, ఇంటికీ రాలేదు! : బలుసాని వనజ

ముషీరాబాద్,మేజర్‌న్యూస్ఃు మలక్‌పేట హౌనెం16-11-511/ఎఫ్/11/ఏ శాలివాహన నగర్ మొదటి అంతస్తులోఅద్దెకు ఉన్న పుస్పలేటి శ్రీనివాస్‌రెడ్డి జూలై 2024నుండి 1మార్చి 2025వరకు రెంట్ ఇవ్వకుండా ,కన్పించకుండా ఇల్లు ఖాళీచేయకుండా వెళ్ళిపోయాడని ఇంటి యజమాని బలుసాని వనజ ఓ పత్రికాప్రకటనలో తెలిపారు. ఆధార్‌కార్డు, ఫోన్‌నెంబర్లు ఆధారంగా చిరునామాకా తమ అడ్వకేట్ ద్వారా లీగల్ నోటీస్ పంపినా స్పందనరాలేదని, లెటర్స్ తిరిగి వచ్చాయని అన్నారు. ఈమేరకు మలక్‌పేట పీఎస్‌లో కంప్లైయింట్ ఇవ్వడం జరిగిందన్నారు. స్థానిక కార్పొరేటర్, ఇరుగు పొరుగు సమక్షంలో ఇల్లుఖాళీచేసి మరొక గదిలో సామాన్లు భద్రపరచడం జరిగిందని ఆమె తెలిపారు. నెలలోపు సదరు వ్యక్తి శ్రీనివాస్‌రెడ్డి తన సామాన్లు తీసుకుపోవాలని, లేనిచో తమకు బాధ్యత లేదని బలుసాని వనజ ఓ పత్రికాప్రకటనలో తెలిపారు.

పదవ తరగతి పరీక్షల సమయాన్ని మార్చాలని ఎంఈవోకు వినతి

వలిగొండ, మేజర్‌న్యూస్ : భారతీయ జనతా యువమోర్చా వలిగొండ మండల శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఈ సంవత్సరం జరగబోయే పదవ తరగతి ఫ్రీ ఫైనల్ ఎగ్జామ్స్ సమయమును మధ్యాహ్నం 12 గంటల 15 నిమిషాల నుండి 3 గంటల 15 నిమిషాల వరకు సమయాన్ని మార్చిన రాష్ట్ర ప్రభుత్వ తీరును ఖండిస్తూ పేద విద్యార్థులకు మధ్యాహ్న భోజనం విరామ సమయం లేకుండా పరీక్షలు నిర్వహించడం సరికాదని వెంటనే గతంలో నిర్వహించిన సమయాలను అనగా ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్వహించాలని ఒకవేళ మార్పు చేయకపోతే భారతీయ జనతా యువమోర్చా తరపున ఆందోళనలు చేపడుతామని మండల విద్యాధికారికి వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో భారతీయ జనతా యువమోర్చా మండల అధ్యక్షులు మందాడి రంజిత్ రెడ్డి జిల్లా కార్యదర్శి రేగురి అమరేందర్ అసెంబ్లీ కన్వీనర్ బుంగమట్ల మహేష్ మండల ప్రధాన కార్యదర్శి ఆమనగంటి శివ పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేత

వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని కేర్చిపల్లి గ్రామానికి చెందిన కొల మల్లమ్మ భర్త కొల యాదయ్యకు భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సౌజన్యంతో ఏర్పాటు చేసిన సీఎం రిలీఫ్ ఫండ్ 40000 వేల చెక్కును మంగళవారం కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఎమ్మ వెంకటేష్, మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి లోడే శ్రీకాంత్, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు ఏనుగు జంగారెడ్డి అందచేశారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, శిలోజు నర్సింహ, కళ్లెం అచ్చిరెడ్డి, కొల ధశరథ, కందడి భూపాల్ రెడ్డి, దయ్యాల ఐలయ్య, దొడ్డరపు పెంటయ్య, సిలోజు బుచ్చయ్య, కల్కూరి పాపయ్య, మద్దెల చంద్రయ్య, కందడి శ్రీనివాస్ రెడ్డి, మద్దెల వెంకటేష్, శ్యామల వెంకటేష్, కల్కూరి శేఖర్, యూత్ కాంగ్రెస్ ఉపధ్యక్షులు కొల వెంకటేష్, దయ్యాల కృష్ణ, గుణగంటి శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః మున్సిపాలిటి పరిధిలోని 21వ మాజీ వార్డు కౌన్సిలర్ వీర్లపాటి గాయత్రి భాస్కర్ సహకారంతో స్మార్ట్ మ్యాక్స్ విజన్ సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ వారిచే పట్టణంలోని టౌన్‌హాల్ నేందు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది.శిబిరంలో డాక్టర్ సింధు శ్రీకాంత్, విక్రమ్‌సింగ్,పాషాలు ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించారు.కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్స్ అమరబోయిన సతీష్,ఓరుగంటి నాగేశ్వరరావు,కొమ్ము శ్రీను,జక్కుల శంభయ్య, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తన్నీరు మల్లిఖార్జున్, అనీఫ్, కోలపూడి యోహాన్ పాల్గొన్నారు.

రాజకీయాలకతీతంగా జర్నలిస్టులకు న్యాయం చేయాలి

- మోత్కూర్ జర్నలిస్టుల ప్లాట్ల పట్ల మొండివైఖరి విడనాడాలి

- భేషరతుగా ఇళ్ల స్థలాలను అప్పచెప్పాలి

- పట్టాలు వచ్చిన ప్లాట్లు పొందని వైనం

మోత్కూర్, మేజర్‌న్యూస్ : మోత్కూరు మండల జర్నలిస్టులకు గత ప్రభుత్వం ఇచ్చిన ఇండ్ల స్థలాలను వారికి భేషరతుగా అప్పజెప్పాలని భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకుడు ఏనుగు జితేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన మోత్కూరులో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని జామ చెట్ల బావి ప్రధాన రహదారి వెంట ఉన్న సర్వే నెంబరు 151లో మోత్కూరు మండలం ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాకు చెందిన జర్నలిస్టులకు 28 మందికి గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఇండ్ల స్థలాలు కేటాయించి జిల్లా కలెక్టర్ నుండి పట్టాలు అందచేసిందని తెలిపారు. కాని నేటి పాలకుల నిర్లక్ష్యంతో జర్నలిస్టులకు వచ్చిన ప్లాట్లు వారు పొందలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులకు వచ్చిన ప్లాట్ల విషయంలో సమస్యలు ఏమి ఉన్నా స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్ గాని, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి గాని, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గాని చొరవ తీసుకొని వారికి న్యాయం చేయాలని కోరారు. ఎలాంటి వేతనాలు లేకుండా వృత్తి ధర్మం పాటించే జర్నలిస్టుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వ మొండి వైఖరి మంచిది కాదని ఆయన హితవు పలికారు. జర్నలిస్టు వృత్తిలో బడుగు, బలహీన, మధ్య తరగతి వర్గాలకు చెందిన వారే ఎక్కువగా ఉన్నారని, వారి అభ్యున్నతికి పార్టీల కతీతంగా రాజకీయాలు పక్కకు పెట్టి జర్నలిస్టులకు ప్రభుత్వం నుండి వచ్చిన ప్లాట్లను అప్పగించడంతో పాటు వారికి ఇందిరమ్మ ఇండ్లు కూడా మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్ల సాధనకు తమ పార్టీ పూర్తి మద్దతు ఇస్తుందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో బీజేపీ మండల అధ్యక్షులు గుదే మధుసూదన్ యాదవ్, బిజెపి సీనియర్ నాయకులు అండెం సుధాకర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు గుంటి సతీష్, రాదారపు మల్లేష్, బత్తిని సతీష్ పాల్గొన్నారు.

సైన్స్ డే ఉత్సవాలలో సేక్రెడ్ హార్ట్ హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ

మోత్కూర్, మేజర్‌న్యూస్ : నేషనల్ సైన్స్ డేను పురస్కరించుకొని స్థానిక జెడ్పీ పాఠశాలలో విజ్ఞాన వర్ధిని సంస్థ నిర్వహించిన మండల స్థాయి సైన్స్ డే ఉత్సవాలలో స్థానిక సేక్రెడ్ హార్ట్ హైస్కూల్ విద్యార్థులు వివిధ కేటగిరిలలో ప్రతిభ కనబరిచి అత్యధిక బహుమతులు పొందారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఫాదర్ ఎం తానయ్య మంగళవారం తెలిపారు. వ్యాస రచన విభాగంలో జి. రుచిత ప్రథమ, పద్యపఠన విభాగంలో కె పొర్ణమి ప్రథమ, పి మైత్రి తృతీయ, పాటల పోటీ విభాగంలో ఎస్ శ్రీనిధి, ఎల్ బన్ను ప్రథమ, వేషధారణ విభాగంలో పి ప్రేమ్ చంద్ ప్రథమ, జి నికిత తృతీయ, డ్రాయింగ్ విభాగంలో కె ప్రేమ్ కుమార్ ద్వితీయ,ఎస్ అభిగేల్ తృతీయ బహుమతిని గెలుచుకున్నారని,అదే విధంగా సైన్స్ డే రోల్ ప్లే విభాగంలో కూడా ప్రథమ బహుమతిని గెలుచుకోవడం జరిగిందని తెలిపారు. వివిధ విభాగాలలో బహుమతులు గెలుచుకున్న విద్యార్థిని విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఫాదర్ ఎం.తానయ్యతో పాటు, పాఠశాల సైన్స్ టీచర్స్ యన్ కృష్ణ, ఎం లూర్దు మేరీ, వి.లక్ష్మీ భవాని తదితర ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులను అభినందించారు.

చేనేత పొదుపు పథకాన్ని వెంటనే ప్రారంభించాలి



మోత్కూర్, మేజర్‌న్యూస్ : క్షేత్ర స్థాయి పరిశీలన పేరుతో అర్హులైన చేనేత కార్మికులకు అన్యాయం చేయవద్దని, చేనేత పొదుపు పథకాన్ని వెంటనే ప్రారంభించాలని చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన మంగళవారం మాట్లాడుతూ గత ప్రభుత్వం చేనేత కార్మికుల సంక్షేమానికి చేనేతకు చేయుత, చేనేత భరోసా, చేనేత బీమా, పథకాలను ప్రవేశపెట్టిందని, క్షేత్రస్థాయిలో అధికారులు పరిశీలించి మొగ్గం కలిగిన ప్రతి చేనేత కార్మికునికి జియో ట్యాగ్ నెంబర్ వేసి అమలు చేశారని, అవి చేనేత కార్మికులకు ఎంతగానో ఉపయోపడ్డాయని తెలిపారు. చేనేత కార్మికుల పోరాట ఫలితంగా ప్రస్తుత ప్రభుత్వం ఆ పథకాలను తిరిగి ప్రారంభిస్తామని ప్రకటన చేసినప్పటికి నేటికీ ప్రారంభించకుండా సర్వేల పేరుతో కాలయాపన చేస్తూ కార్మికులను అయోమయానికి గురించేస్తుందని వాపోయారు.ఇప్పటికే చేనేత శాఖ జిల్లా అధికారులు ఇంటింటికి తిరిగి జిల్లాలోని ప్రతి మగ్గాన్ని సర్వే చేశారని, కాని ప్రభుత్వం రీ సర్వే పేరుతో కాలయాపన చేస్తూ అమలు చేయడంలో జాప్యం చేస్తుందని అన్నారు. చేనేత పొదుపు పథకాన్ని వెంటనే ప్రారంభించి అర్హత కలిగిన ప్రతి చేనేత కుటుంబానికి అందేలా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

అంజలీ పాఠశాలలో అలరించిన సాంస్కృతిక సాంప్రదాయ దినోత్సవం

నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ ః పట్టణంలోని అంజలీ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో మంగళవారం సాంస్కృతిక సాంప్రదాయ దినోత్సవాన్ని నిర్వహించారు. దినోత్సవంలో భాగంగా విద్యార్థిని,విద్యార్థులు ప్రదర్శించిన సాంప్రదాయ వేషధారణలు, సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. దేశంలోని 29 రాష్ట్రాల ప్రజల సాంప్రదాయ కట్టుబొట్టు, భాషా, స్వాతంత్ర్య సమరయోధులు, దైవత్వ, కులవృత్తుల వేషధారణలు ఆకట్టుకున్నాయి. స్వాతంత్ర్య సమర యోధులైన అల్లూరి సీతారామ రాజు, భగత్‌సింగ్, కట్ట బ్రహ్మన్న,సుభాష్ చంద్రబోససస్, శివాజీ, పురాణాలలో రామాయణం, శ్రీకృష్ణుడు, గణపతి, కులవృత్తులకు చెందిన చాకలి, గౌడ్, మంగలి, కంసలి, మేదర, కుమ్మరి,కమ్మరి, ఎరుకల,ముదిరాజ్, బ్రాహ్మణ, ముస్లింలతో పాటు భారతమాత తెలంగాణ తల్లి,కులమత భేదం లేకుండా భారతీయులంతా ఒక్కటేనని భిన్నత్వంలో ఏకత్వమనే అనే నానుడి అనుగుణంగా ప్రదర్శించిన వేషధారణలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ అలక సైదిరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో తహసీల్దార్ సురగి సైదులు, ఎంఈవో సత్యనారాయణ రెడ్డిలు మాట్లాడుతూ మరచిపోయిన సంస్కృతి సాంప్రదాయాన్ని, కులవృత్తులను గుర్తు చేసే విధంగా విద్యార్థుల వేషధారణలు ఉన్నాయని, విద్యార్థులకు విద్యతో పాటు దేశ సంస్కృతి సాంప్రదాయాన్ని పరిరక్షిస్తూ పాఠశాలలో భోధించడం అభినందనీయమన్నారు. జ్ఞానాన్ని పెంపొందించడం కోసం తల్లిదండ్రులు పిల్లలకు విద్య నేర్పించాలి కానీ ఒత్తిడితో విద్యను అభ్యసించి మానసిక వేదనకు గురిచేయవద్దని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అలక సరిత, పాఠశాల సిబ్బంది నాగప్రసాద్,యాకూబ్, వీరాంజనేయులు, సతీష్, జానకిరాములు, జనార్ధన్, రవీందర్, ఉపేందర్, శ్రీనివాస్‌రెడ్డి,ఆదినారాయణ పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులతో పోరాటాలను ఆపలేరు

గరిడేపల్లి, మేజర్‌న్యూస్ ః అక్రమ అరెస్టులతో పోరాటాలను ఆపలేరని సిఐటియూ జిల్లా నాయకులు షేక్ యాకూబ్ అన్నారు. మంగళవారం ప్రజాభవన్‌కు వెళ్తున్న అంగన్‌వాడి టీచర్లను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడి టీచర్లు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రగతి భవన్‌కు వెళ్తున్నటువంటి అంగన్‌వాడి టీచర్లను ముందస్తుగా అరెస్టు చేయడం సిగ్గుమాలిన చర్య అన్నారు. అంగన్‌వాడి టీచర్ల సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు తమ పోరాటం ఆగదని ఆయన అన్నారు.

మర్రి ఆకుపై పవళించిన పరమాత్మ యొక్క బాలముకుంద స్వరూపం

వటపత్ర శాయి అలంకారంలో భక్తులకు దర్శనం

యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరి గుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం శ్రీ స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం రోజు ఉదయం శ్రీ స్వామివారి ఆలయంలో నిత్య ఆరాధనల అనంతరము ఉదయం 9 గంటలకు శ్రీ స్వామి వారిని "వటపత్ర శాయి" అలంకార శేవలో అలంకరించి ఆలయ ప్రధాన అర్చకులు, ఉప ప్రధాన అర్చకులు, యజ్ఞాచార్యులు, వేద పండితులు, అర్చక బృందము, పారాయనీకులు అత్యంత వైభవముగా ఆలయ తిరువీధులలో ఊరేగించినారు. ఈ వేడుకలలో ఆలయ అనువంశిక ధర్మకర్త బి.నరసింహమూర్తి, కార్యనిర్వాహణాధికారి భాస్కరరావు, ఉప కార్యనిర్వాహణాధికారి, సహాయ కార్య నిర్వహణ అధికారులు, పర్యవేక్షకులు, ఉద్యోగ సిబ్బంది, భక్తులు పాల్గొని శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు.

"వటపత్ర శాయిఅలంకార శేవ ప్రత్యేకత

భగవానుడు వివిధ అవతారములలో ఈ లోకములో అవతరించి భక్తకోటిని సంరక్షించు తీరు ఎంతో విలక్షణమై యున్నది.వటపత్ర శాయి అనగా మర్రి ఆకుపై పవళించిన పరమాత్మ యొక్క బాలముకుంద స్వరూపం. సృష్టికి పూర్వం సమస్త జగత్తులను తన ఉదరములో నిలుపుకొని కరారవిందముతో తన పదారవిందమును ముఖారవిందములో నిలుపుకొని సమస్త చరాచర జంగమాత్మక ప్రకృతి స్వరూపములను అమృత ధారలను కురిపించే అపూర్వతత్వమే ఈ వటపత్ర శాయి స్వరూపము. శ్రీ స్వామి వారు వటపత్ర శాయి అలంకారములో భక్తులకు దర్శన భాగ్యం కలిగించుచు సమస్త జగత్తును సంరక్షించు వాడను తానేనని ఈ అలంకార సేవలో తెలియజేయుచున్నాడు. సాయంకాలము శ్రీ స్వామివారిని హంస వాహన సేవలో అలంకరించి తిరుమాడా వీధులలో ఊరేగించినారు.

స్వామివారికి పట్టు చీరలు అందజేసిన సోలాపూర్ వాస్తవ్యులు

యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానం శ్రీ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు పురస్కరించుకొని శ్రీ స్వామి వారికి పది సంవత్సరాల నుండి పట్టు చీరలు సమర్పించిన సోలాపూర్ వాస్తవ్యులు చాట్ల వెంకటేష్ పుష్ప దంపతులు, లక్ష్మీకాంత్ అశ్విని దంపతులు, చంద్రకాంత్ మీనాక్షి దంపతులు, వంశీకృష్ణ, రాయమల్లు, రవి, శ్రీనివాస్ వీరు వటపత్ర శాయి అలంకార సేవలో పాల్గొని ఆలయ ఈవో ఏ.భాస్కర్ రావుకి పట్టు చీరలు అందజేశారు. అనంతరం శ్రీ స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. వీరి వెంట టీటీడీ లోకల్ అడ్వైజర్ మాజీ సభ్యుడు వడ్లూజు వెంకటేష్ ఉన్నారు.

అంగన్‌వాడీ హక్కులను అరెస్టులతో అణిచి వేయలేరు : సిఐటియు

పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : హక్కుల కోసం పోరాడుతున్న అంగన్‌వాడీ టీచర్లను మంగళవారం ఉదయం 6 గంటలకు ముందస్తు అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్య అని సిఐటియు జిల్లా కమిటి సభ్యుడు రణపంగ కృష్ణ, అంగన్‌వాడీ టీచర్స్ యూనియన్ జిల్లా కన్వీనర్ బొలిశెట్టి భాస్కరమ్మ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పోలీసు స్టేషన్ ఆవరణలో మాట్లాడుతూ అంగన్‌వాడీ సమస్యలను పరిష్కరించాలని వారికి ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీలను అమలుపరచాలని డిమాండ్ చేస్తూ ప్రభుత్వానికి రాష్ట్ర కమిటి ప్రజాభవన్‌లో వినతిపత్రం ఇవ్వాలని నిర్ణయించిన సందర్భంగా ప్రభుత్వ పోలీసులను అడ్డం పెట్టుకొని ముందస్తు అరెస్టు చేయడం వారి హక్కుల కోసం పోరాడుతున్నటు వంటి అంగన్‌వాడీ టీచర్లను మహిళలు అనేది చూడకుండా ముందస్తు అరెస్టు చేసి పోలీసు స్టేషన్‌లో నిర్భందించడం దుర్మార్గమైన చర్య అన్నారు. అనేకమైన డిమాండ్లతో ప్రభుత్వం ముందు ఉంచడానికి ప్రజాభవనానికి వెళ్లాలనుకుంటున్న వారిని ఈ ప్రభుత్వం ముందస్తు అరెస్టు చేయడం సరైన చర్య కాదని వారి హక్కులను కాలరాసే ప్రభుత్వాలు ఏ ఒక్కటి మిగలవని రానున్న కాలంలో హక్కులను కాపాడుకోవడం కోసం సిఐటియు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్స్ జానీబేగం, ఊర్మిళ, వెంకటమ్మ, విజయ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

దోసపాడు పాఠశాల నేమ్ బోర్డు నిర్మాణం కోసం విరాళం

పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : విద్యార్థుల విద్యాభివృద్ధికి పట్టుదలతో పనిచేసినప్పుడే సమాజంలో గుర్తింపు ఉంటుందని రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మామిడి వెంకన్న, సీనియర్ ఉపాధ్యాయులు రాయికింది వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని దోసపహాడ్ యుపిఎస్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న పిండిగ నాగమణి నరసయ్య దంపతులు, వారి తల్లిదండ్రులైన పిండిగ బిక్షం సుశీల జ్ఞాపకార్థం పాఠశాల యందు నేమ్ బోర్డు నిర్మాణం కోసం పదిహేను వేల రూపాయల నగదును సూర్యాపేట ఇంజనీరింగ్ వర్కర్ షేక్ అజ్జుకు అందజేశారు. ఈ సందర్భంగా మామిడి వెంకన్న మాట్లాడుతూ ఇదే పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న పిండిగ నాగమణి నర్సయ్య పాఠశాల అభివృద్ధికి భాగస్వాములై విరాళం ఇవ్వడం అభినందనీయమన్నారు. గత 12 సంవత్సరాలుగా పాఠశాలకు నేమ్ బోర్డు లేక బోసిపోయి ఉండడం గమనించి బోర్డు నిర్మాణం కోసం ముందుకు రావడం శుభపరిణామమన్నారు. వారికి పాఠశాల తరపున హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల చైర్మన్ పందిరి రేణుక వీరస్వామి, ఉపాధ్యాయులు ఏ విజయ కుమారి, వై వెంకన్న, విప్లవ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా అరెస్టు చేయడం హేయమైన చర్య

పాలకవీడు, మేజర్‌న్యూస్ : అంగన్‌వాడిల సమస్యలపై హైదరాబాద్‌లోని ప్రజాభవన్ ముట్టడి కార్యక్రమానికి బయలుదేరిన అంగన్‌వాడి టీచర్స్‌ను అక్రమంగా అరెస్టు చేయడం హేయమైన చర్య అని సిఐటియూ నాయకులు కందగట్ల అనంతప్రకాష్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అంగన్‌వాడి టీచర్స్ వారి వేతనాలు పెంచాలని, కూరగాయలు, గ్యాస్ సంబంధించిన డబ్బులు ఇవ్వాలని పెద్ద ఎత్తున ఆందోళన చేసిన సందర్భంలో ప్రస్తుత శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క హజరై అంగన్‌వాడీల న్యాయమైనే కోరికలు నెరవేర్చాలని మద్దతిచ్చారని ఆయన తెలిపారు.ఆ డిమాండ్స్ పైనే ప్రజాభవన్ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహిస్తే అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేయడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని, స్వయంగా నక్సల్బరీ ఉద్యమంలో పాల్గొన్న సీతక్కకు తెలుసునని పాలకవర్గం చేతిలో పావుగా మారి అంగన్‌వాడి సమస్యల పరిష్కారానికి ముందుకు రాకపోతే తగిన మూల్యం చెల్లించక తప్పదని ఆయన హెచ్చరించారు.ఇప్పటికైనా ప్రభుత్వం అంగన్‌వాడి సమస్యల పై ప్రభుత్వం స్పందించి వారి వేతనాలు పెంచాలని, టిఏ, డిఏ బకాయిలు, ఇతరత్రా బిల్లులు వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.

తాళం వేసిన రెండు ఇండ్లలో చోరీ

సూర్యాపేట రూరల్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని భాషానాయక్ తండలో ఆదివారం అర్ధరాత్రి దొంగలు రెండిండ్లలో చోరీకి పాల్పడి బంగారం అపహరించుకు పోయినట్లు ఎస్సై బాలు నాయక్ వివరించారు. భాషానాయక్ తండకు చెందిన సంకెల్లంబట్ల రామకుమార్ ఇంటికి తాళం వేసి ఊరికి వెళ్ళారు. తాళం పగులగొట్టి దుండగులు 17 గ్రాముల పుస్తెలతాడును అపహరించారన్నారు. అలాగే శ్రీనివాస్ ఇంట్లో 17 గ్రాముల బ్రాస్‌లెట్, ఒక ఉంగరం అపహరించినట్లు వివరించారు. కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

ఒత్తిడికిలోను కాకుండా విద్యార్థులకు సూచనలు

పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : మానసిక ఒత్తిడికి లోను కాకుండా ప్రశాంతంగా పరీక్షలు వ్రాయాలని సైక్రియాటిస్ట్ డాక్టర్ ప్రవంతి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని కెజిబివి రెసిడెన్షియల్ బాలికల జూనియర్ కళాశాలలో, 10వ తరగతి బాలికలకు పరీక్షలు వ్రాసేటప్పుడు మానసిక ఒత్తిడికి గురికాకుండా పరీక్షలను వ్రాసే విధానాన్ని ఆమె వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థినీలకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పెన్‌పహాడ్ మండల వైద్యాధికారి డాక్టర్ కె ప్రవంతి, హెచ్‌ఈఓలు రాజు, శ్రీనివాస్, ఎన్ వెంకటరమణ, ఎంపిహెచ్ఏ ఎం దుర్గభవాని, స్పెషల్ ఆఫీసర్ ఆసియా జూబీన్, టీచర్స్, విద్యార్థినీలు పాల్గొన్నారు.

ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు

హుజూర్‌నగర్‌రూరల్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని గోపాలపురం గ్రామంలో వేంచేసియున్న ఆంజనేయస్వామి దేవాలయంలో మంగళవారం ఆలయ అర్చకులు అలహరి నరసింహాచార్యులు, ముదుంబై అన్వేష్‌కుమారచార్యులు ఆంజనేయ స్వామివారికి మాన్యసూక్త మంత్రంతో అభిషేకం, సింధూరంతో అలంకరించిన నాగవల్లి దళాలతో సహస్రనామార్చన పూజలు నిర్వహించి స్వామివారికి అరటి పండ్లను,పులిహోర,దద్దోజనం ప్రసాదాలను నైవేద్యంగా సమర్పించారు.ఆరగింపు అనంతరం నీరాజన మంత్రపుష్పం,భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు.దేవాలయంలో నల్లగొండ జిల్లా సహాయ కమిషనర్ భాస్కర్‌శర్మ ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

గన్ ఫౌండ్రీలో ప్రజాభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

పాల్గొన్న ఎమ్మెల్యే రాజాసింగ్, కార్పొరేటర్ డాక్టర్ సురేఖ ఓం ప్రకాష్ భీశ్వ

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : గన్ ఫౌండ్రి డివిజన్లో పలు అభివృద్ధి పనులకు స్థానిక ఎమ్మెల్యే టి రాజా సింగ్ , కార్పొరేటర్ డాక్టర్ సురేఖ ఓంప్రకాష్ భీశ్వ లు మంగళవారం శంకుస్థాపన లు చేశారు.ఇసామియా బజార్ రూ.8.50 లక్షలతో 3 సిసి రోడ్లు,కోటి ఆంధ్ర బ్యాంకు వద్ద రూ. 12 లక్షలతో వాటర్ పైప్ లైన్ పనులు,గన్ ఫౌండ్రి బస్తీలో రూ.7.8 లక్షలతో సిసి రోడ్డు పనులు, భారతీయ విద్యా భవన్ జర్మన్ బేకరీ వద్ద రూ. 11 లక్షలతో డ్రైనేజ్ లైన్ పనులు, నేతాజీ నగర్ కాలనీలో ఐదు లక్షలతో డ్రైనేజ్ పైప్ లైన్ పనులు,బిర్లా మందిర్ లో రూ. 10 లక్షలతో కమ్యూనిటీ హాల్ రెనోవేషన్ పనులు,చౌదరి బాగ్ లో రూ. 4.60 లక్షలతో కమ్యూనిటీ హాల్ రెనోవేషన్ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్, రాకేష్, వివేక్, జ్ఞానేశ్వర్, నిర్మ ల్, సంజయ్ గనాటే,నితిన్, దీ పక్, విజయ్ సింగ్, రాజేష్, రంజిత్, సురేష్, రంజిత్ ప్రకాష్, దేవరాజె,అజయ్ తుల్సన్, శైలేందర్, శ్యామ్ నాయుడు,ఫసి, మల్లేష్, సాయి గౌడ్, సుజిత్, కిషోర్, సాయి, హరి, నితిన్,వెంకట్, కార్తీక్, కావ్య, శోభ, రాజ లక్ష్మి, రేఖ, కేశవి, శిరీష కార్యకర్తలు,బస్తి పెద్దలు మరియు బస్తి వాసులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల విజయంపై బిజెపి శ్రేణుల సంబరాలు

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : ఎమ్మెల్సీ ఎన్నికలలో బీజేపీ విజయం సాధించడం హర్షించదగ్గ విషయమని హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు లంకల దీపక్ రెడ్డి అన్నారు. మంగళవారం బర్కత్ పుర చమాన్ వద్ద ఎమ్మెల్సీ ఎన్నికలలో విజయం సాధించినందుకు బీజేపీ శ్రేణులు మిఠాయిలు పంచుకోని సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా దీపక్ రెడ్డి మాట్లాడుతూ.. రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్, హైదరాబాద్ సెంట్రల్ జిల్లా మాజీ అధ్యక్షులు గౌతమ్ రావు, కార్పొరేటర్ ఉమా రమేష్ యాదవ్ నేతలు వినోద్ యాదవ్ , రమేష్ యాదవ్, శ్యామ్ రాజ్ , నాగ భూషణ్ చారి, చిట్టి శ్రీధర్, యశ్వంత్, నంద కుమార్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ అసిస్టెంట్‌గా పదోన్నతి పొందిన నాంపల్లి మండల స్పెషల్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ అశ్విన్‌కుమార్

అబిడ్స్‌జోన్ ఇన్‌ఛార్జీ,మేజర్‌న్యూస్ః నాంపల్లి మండలంలో స్పెషల్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న అశ్విన్‌కుమార్ సీనియర్ అసిస్టెంట్‌గా పదోన్నతి పొందారు. ఈ మేరకు ఆయన గత కొన్ని రోజుల క్రితం జిల్లా కలెక్టరేట్‌లో సీనియర్ అసిస్టెంట్‌గా పదవి బాధ్యతలు స్వీకరించగా, జిల్లా కలెక్టరేట్ ఉన్నతాధికారులు ఆయనను నాంపల్లి మండలంలోనే డిప్యూటేషన్‌మీద సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహించేందుకు తగిన అవకాశం కల్పించారు. ఈ సందర్భంగా సీనియర్ అసిస్టెంట్‌గా పదోన్నతి పొందిన అశ్విన్‌కుమార్ "మేజర్‌న్యూస్"తో మాట్లాడుతూ తనను సీనియర్ అసిస్టెంట్‌గా పదోన్నతి కల్పించినందుకు సి.సి.ఎల్.ఏ. ఉన్నతాధికారులకు,ట్రేసా నేతలకు,హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి గారికి, జిల్లా రెవెన్యూ ఉన్నతాధికారులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు అశ్విన్‌కుమార్ తెలిపారు.

మహిళలకు స్పైనల్ హెల్త్ పట్ల అవగాహన ఉండాలి

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : హర్ హెల్తీ స్పైన్ ద్వారా మహిళల్లో వెన్నెముక సమస్యల పట్ల అవగాహన కల్పిస్తూ భవిష్యత్‌లో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవడమే తమ ఉద్దేశమని సీఎస్ఎస్ హెచ్, ఎన్ సూర్ హెల్తీ స్పైన్ సీఈఓ, సహ వ్యవస్థాపకుడు నరేష్ కుమార్ పగిడిమర్రి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్‌స్యూర్ హెల్తీ స్పైన్‌కు చెందిన సెంటర్ ఫర్ స్పైన్ అండ్ స్పోర్ట్స్ హెల్త్(సీఎస్ఎస్‌హెచ్) 'హర్ హెల్తీ స్పైన్' పేరిట కొత్త కార్యక్రమాన్ని తీసుకొచ్చామన్నారు. విరామం లేని పనితో మహిళలు తీవ్రమైన వెన్నెముక సమస్యలతో సతమతం అవుతున్నారన్నారు. ఇందులో ముఖ్యంగా పోస్చురల్ డిసార్డర్స్, వివిధ రకాల సమస్యలు పడుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో వెన్నెముక సమస్యలపై దృష్టి సారించాల్సిన సమయం వచ్చిందన్నారు. స్పైన్ అండ్ స్పోర్ట్స్ హెల్త్(సీఎస్ఎస్‌హెచ్), దాదాపు మూడు వేలకు మందికి పైగా క్లయింట్లను పరిశీలించగా, అందులో 75 శాతం మంది మహిళలు స్పైన్ సంబంధిత సమస్యలతో బాధ పడుతున్నారన్నారు. ఇందులో భాగంగా ఈనెల 5న కోటక్ పుల్లెల గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడమీలో ఒక ప్రత్యేక చర్చా కార్యక్రమం జరుగనున్నదని అన్నారు.

కెన్‌స్టార్ నుండి బీఎల్డీసీ మ్యాక్స్ కూలర్ ఆవిష్కరణ

స్మార్టర్ సమ్మర్స్ కోసం వినూత్న ప్రచారానికి బ్రాండ్ అంబాసిడర్‌గా రమ్య కృష్ణ

భారతదేశంలో బ్రాండెడ్ ఎయిర్ కూలర్ల అగ్రగామి మరో రికార్డు స్థాయి వేసవికి సిద్ధంగా ఉంది

హైదరాబాద్, 04 మార్చి 2025: భారత ఎయిర్ కూలర్ మార్కెట్‌లో అగ్రగామిగా ఉన్న కెన్‌స్టార్, తన విప్లవాత్మక కూలింగ్ ఉత్పాదన కెన్‌స్టార్ బీఎల్డీసీ మ్యాక్స్ కూలర్‌ను ఆవిష్కరించింది. కొత్తగా ప్రారంభించబడిన ఎయిర్ కూలర్‌ల శ్రేణిలో మిళితం చేయబడిన ఈ అత్యాధునిక ఆవిష్కరణ, భారతీయ గృహాలకు అత్యుత్తమ సామర్థ్యం, ఎక్కువ జీవితకాలం, మెరుగైన విశ్వసనీయతను అందిస్తుంది. ఈ ఆవిష్కరణలో భాగంగా, కెన్‌స్టార్ తమిళం, తెలుగు, కన్నడ సినిమాల్లో తన ఐకానిక్ పాత్రలకు పేరుగాం చిన ప్రముఖ నటి రమ్య కృష్ణన్ తో ఒక ప్రభావవంతమైన ప్రచారాన్ని ప్రారంభిస్తోంది. ఆమెతో పాటుగా టెక్కీ బాయ్ అనే యానిమేటెడ్ ప్రేరేపిత పాత్ర భవిష్యత్ విధానం, వ్యర్థాలను ద్వేషించడం, సామర్థ్యాన్ని సూచించ డం చేస్తుంది. ఈ ప్రచారం పర్యావరణ అనుకూలమైన, తక్కువ ఖర్చుతో కూడుకున్న సాంకేతికతతో తెలి వైన, చల్లని వేసవికాలాలకు బ్రాండ్ నిబద్ధతను చాటిచెబుతుంది. అదే సమయంలో దక్షిణ భారత ప్రేక్షకులతో బ్రాండ్ లోతైన సంబంధాన్ని కూడా బలోపేతం చేస్తుంది.

BLDC (బ్రష్‌లెస్ డైరెక్ట్ కరెంట్) టెక్నాలజీని ప్రవేశపెట్టడంతో లిబీఎల్డీసీ మ్యాక్స్ 60% వరకు విద్యుత్ ఆదానులి అందిస్తుంది. ఇది భారతీయ వినియోగదారులకు పర్యావరణ అనుకూలమైన, తక్కువ ఖర్చుతో కూడు కున్న ఎంపికగా మారుతుంది. ఇవి సమర్థవంతమైన తేమ నియంత్రణను కూడా అందిస్తాయి, అన్ని సీజన్ల లో సరైన సౌకర్యాన్ని నిర్ధారిస్తాయి. అల్ట్రా-క్వైట్ ఆపరేషన్‌ను కలిగి ఉంటాయి. ఈ విశిష్టతలన్నీ వీటిని ఇళ్ళు, కార్యాలయాలకు అనువైనవిగా చేస్తాయి. అత్యుత్తమ 5 సంవ త్సరాల మో టార్ వారంటీ, 3 సంవత్సరాల పంప్ వారంటీతో ఈ కూల ర్లు తీవ్రమైన వేసవి పరిస్థితుల్లో కూడా పొడిగించిన మన్నిక, సుస్థిరమైన పని తీరు ఇ ఎ ా ం ి ఇ ఎ ా ం ి. ఈ సందర్భంగా కెన్‌స్టార్ సీఈఓ సునీల్ జైన్ మాట్లాడుతూ, "నేటి విని యోగ దారుల వేగంగా అభివృద్ధి చెందు తున్న ఆకాంక్షలను నెరవేర్చడమే కెన్‌స్టార్ లక్ష్యం" అని అన్నారు. "నేటి వినియోగదారులు అధిక పని తీరును మాత్రమే కాకుండా అధునాతన సౌందర్యం, సాంకేతికతను కూడా కోరుకుంటున్నారు. కెన్‌స్టార్ బ్యాడ్జ్ ఉన్నతమైన నాణ్యత, ఆకర్షణీయమైన డిజైన్, దీర్ఘకాలిక మన్నికను సూచిస్తుంది. మా కొత్త బీఎల్డీసీ మ్యాక్స్ శక్తివంతమైన ఎయిర్ కూలర్లు పరిశ్రమకు, మా కస్టమర్లకు ఒక పెద్ద ముందడుగు" అని అన్నారు."మా బ్రాండ్ ప్రచారకర్త రమ్య కృష్ణన్‌తో కలిసి, టెక్కీ బాయ్ ఈ శ్రేణి కూలర్‌లను వినియోగదారులకు మరింత ఆకర్షణీయంగా మారుస్తుంది. ఇది మా బ్రాండ్ వినూత్న విధానాన్ని బలోపేతం చేస్తుంది. తన ముందు చూపుతో ఆలోచించే మనస్తత్వంతో, టెక్కీ బాయ్ అధునాతన శీతలీకరణ సాంకేతికతను అనుసంధానించ గలుగుతాడు. కెన్‌స్టార్ తాజా ఉత్పాదన విద్యుత్ బిల్లులను అదుపులో ఉంచుతూ వారిని ఎలా చల్లగా ఉంచుతుందో వినియోగదారులకు అర్థం చేసుకోవడానికి సహాయపడుతుంది" అని కెన్‌స్టార్ మార్కెటింగ్ హెడ్ నేహా ఖుల్లార్ అన్నారు.బీఎల్డీసీ మ్యాక్స్ ప్రధాన కేంద్రంగా, కెన్‌స్టార్ టాల్ బాయ్, టాల్‌డీ, ఆర్క్ 3%ణ% మరియు మరిన్నింటితో సహా సమగ్ర శ్రేణి ఎయిర్ కూలర్‌లను అందిస్తుంది. ఇవి చల్లదనాన్ని పునర్నిర్వచించడానికి, శక్తి వినియోగాన్ని తగ్గించడానికి, సౌకర్యాన్ని పెంచడానికి సహాయపడుతాయి. ఈ వేసవిలో, కెన్‌స్టార్ మహా డెసర్ట్, డెసర్ట్, పర్సనల్, టవర్, విండో కూలర్‌లను కవర్ చేసే 50o %ాఖ%ల కూలర్‌లను అందిస్తోంది, ప్రతి ఇల్లు మరియు వ్యాపార సంస్థకు సరైన కూలింగ్ ఉత్పాదన అందుబాటులో ఉండేలా చేస్తోంది. కెన్‌స్టార్ తన కొత్త శ్రేణి ఎయిర్ కండిషనర్‌లను ప్రారంభించడం ద్వారా గృహోపకరణాల మార్కెట్లో తన స్థానాన్ని మరింత పటిష్టం చేసుకుంటోంది. రిఫ్రిజిరేటర్లు, వాషింగ్ మెషీన్లు, వాటర్ హీటర్లు, రూమ్ హీటర్లు, జీవనశైలి ఉపకరణాలతో సహా విభిన్న పోర్ట్‌ఫోలియోలో అధిక-పనితీరు, స్టైలిష్, మన్నికైన ఉత్పత్తులను అందించడంలో బ్రాండ్ నిబద్ధతను ఈ వ్యూహాత్మక చర్య నొక్కి చెబుతుంది.

కార్వాన్ కాచి సంఘం అధ్యక్షులుగా ఎన్నికైన సురేందర్‌సింగ్‌ను సత్కరించిన మహ్మద్ పాష

అబిడ్స్‌జోన్ ఇన్‌ఛార్జీ,మేజర్‌న్యూస్ః కార్వాన్ కాచి సంఘం అధ్యక్షులుగా సురేందర్‌సింగ్ ఏన్నికైన సందర్భంగా మర్యాద పూర్వకంగా కాచి సంఘం భవన్‌లో ఏర్పాటు చేసిన అభినందన సభ కార్యక్రమంలో కార్వాన్ టోలిమజీద్ వెల్ఫేర్ కమిటీ ప్రతినిధి మహ్మద్ పాష పాల్గొని,కార్వాన్ కాచి సంఘం అధ్యక్షులుగా నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన సురేందర్‌సింగ్‌నుకల్సి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సత్కరించి, అభినందనలు తెలియజేశారు. సురేందర్ సింగ్ తనకు మంచి మిత్రుడుఅని,ఆయన నాటినుంచి నేటివరకుకూడ టి.డి.పి. పార్టీలోనే ఉంటూ పార్టీకి ఏనలేని సేవలు అందించారన్నారు. ఏవిధంగా అయితే టి.డి.పి. పార్టీకి అందిస్తున్న సేవలను, కాచి సంఘం కులాభివృద్ధికికూడ అదేవిధంగా పాటుపడి,కాచి కులస్థుల ఆదరణను చూరగొని, మరిన్ని ఉన్నత పదవులను ఆధీష్టించాలని ఆయన ఆకాంక్షించారు.

ప్రజలను భిక్షగాళ్లు అన్న మధ్య ప్రదేశ్ బీజేపీ మంత్రిని సస్పెండ్ చెయ్యాలి

మాల మహానాడు జాతీయ అధ్యక్షులు. డా.పబ్బతి శ్రీ కృష్ణ

హైదరాబాద్ / మేజర్ న్యూస్ :మధ్య ప్రదేశ్ ప్రభుత్వంలో ఉన్న బీజేపీ మంత్రి ప్రజలను బిక్ష గాళ్ళుగా తక్కువ చేసి,, అవమాణకరంగా మాట్లాడటం క్షమించ రాని నేరమని, మాల మహానాడు జాతీయ అధ్యక్షులు, డా. పబ్బతి (శ్రీ కృష్ణ మండిపడ్డారు. మంత్రి గా ఆయనను ఇంకా కొనసాగించడం చాలా సిగ్గు చేట న్నారు.ప్రతీ ఐదెండ్ల కు ప్రజల కాళ్ళు మొక్కి అధికారంలోకి వొస్తున్న బీజేపీ లాంటి రాజకీయ పార్టీ నాయకులు నిజమైన బిక్షగాళ్ల న్నారు. ఎన్నికల సమయంలో, ప్రజలకు వందల కొలది హామీలు ఇచ్చిన బీజేపీ పార్టీ, గెలిచిన తరువాత హామీలు అమలు చేయండి అని నిలదీసినందుకు, ప్రశ్నించిన ప్రజలు బిక్షగాళ్ళు అవుతారా అని పబ్బతి ఆగ్రహం వ్యక్తం చేసారు. ఇప్పటికే దేశాన్ని అమ్మేసిన మోడీ, బిజెపి ప్రజలను మరింత పేదరికం లోకి నెట్టిందని గుర్తు చేశారు. రాజకీయ నాయకులు ప్రజల ద్వారా గద్దెనెక్కి, వారి చేసిన మేలు మరిచిపోయి,తమ ఓట్లతో ప్రజాస్వామ్యాన్ని బతికిస్తున్న ప్రజలను, బిక్ష గాళ్ళతో పోల్చి అవమానించిన సదరు బీజేపీ మంత్రిని వెంటనే పార్టీ నుండి సస్పెండ్ చేసి, పదవిని రద్దు చేయాలనీ పబ్బతి డిమాండ్ చేశారు.

వ్యవసాయ అభివృద్ధికి ఆధునిక సాంకేతికత అనివార్యం

● జన్యుపరంగా మార్పు చేసిన పంటలపై ఆసక్తి ● ఆహార భద్రత, అధిక దిగుబడి, ఆదాయం పెంపు జీఎం పంటలతోనే సాధ్యం ● నిపుణులు, రైతులు

సోమాజిగూడ/మేజర్ న్యూస్: బయోటెక్నాలజీ ఆధారిత పంటలు ముఖ్యంగా జన్యుపరంగా మార్పు చేసిన (జెనిటికల్లి మోడిఫైడ్, జీఎం) పంటలపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతుంది. ఈ నేపథ్యంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రైతులు ముందుకు వచ్చారు. విధాన నిర్ణయాల్లో శాస్త్రీయ దృక్పథాన్ని అనుసరించాలని, ఆధునిక వ్యవసాయ సాంకేతికతను వినియోగించే హక్కును తమకు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు మంగళవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో జాతీయ రైతు సాధికారత కార్యక్రమం ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ నిపుణుడు రామ్ కౌండిన్య మాట్లాడుతూ బయోటెక్నాలజీ ద్వారా వ్యవసాయ ఉత్పాదకతను పెంచడం, జీవనోపాధిని రక్షించడం, దేశ ఆహార భద్రతను పరిరక్షించడం ముఖ్యమన్నారు. ఈ అంశం కేవలం శాస్త్రానికి మాత్రమే పరిమితం కాకుండా, అందుబాటులో ఉన్న అత్యుత్తమ సాంకేతికతను ఉపయోగించే హక్కుతో కూడినదని స్పష్టం చేశారు. ప్రపంచ వ్యవసాయ రంగం వేగంగా అభివృద్ధి చెందుతున్న తరుణంలో అమెరికా, బ్రెజిల్, అర్జెంటీనాలో రైతులకు లభిస్తున్న అవకాశాలను భారత రైతులు ఎందుకు పొందకూడదని ప్రశ్నించారు. ఇరవై ఏళ్ల క్రితం బీటీ పత్తి ప్రవేశపెట్టినప్పుడు అది భారతదేశ పత్తి వ్యవసాయాన్ని పూర్తిగా మార్చేసిందన్నారు. పురుగు మందుల వినియోగం తగ్గిందన్నారు. దిగుబడి పెరిగిందన్నారు. భారతదేశ పత్తి రైతుల జీవితాలను బయోటెక్నాలజీ ఎలా మార్చగలదో ప్రత్యక్షంగా నిరూపించిందన్నారు. బయోటెక్నాలజీ డిమాండ్ ఇది కేవలం దిగుబడి పెంపునకు మాత్రమే కాదని, ఆహార భద్రతకు కూడా సంబంధించిందని చెప్పారు. భారత జనాభా వేగంగా పెరుగుతుందన్నారు. అదే సమయంలో వాతావరణ మార్పులు సంప్రదాయ సాగు విధానాలకు కొత్త సవాళ్లు విసురుతున్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో వీటిని తట్టుకోగలిగే, అధిక దిగుబడి ఇచ్చే పంటలు అత్యవసరం అన్నారు. జన్యుపరంగా మార్పు చేసిన పంటలపై చర్చ భిన్నాభిప్రాయాలతో నడుస్తుందన్నారు. కొందరు జీఎం పంటలు మానవ ఆరోగ్యానికి, పర్యావరణానికి హానికరం అని వాదిస్తున్నారన్నారు. కానీ శాస్త్రీయ పరిశోధనలు, ప్రపంచవ్యాప్తంగా అందుబాటులో ఉన్న డేటా వేరే విధంగా ఉందన్నారు. ఈ పంటలను స్వీకరించిన దేశాల్లో వచ్చిన మార్పులు.. దిగుబడి పెరుగుతుందన్నారు. రైతుల ఆదాయం మెరుగవుతుందన్నారు. పురుగు మందుల వినియోగం తగ్గిందన్నారు. ఇది పర్యావరణ అనుకూలంగా ఉంటుందన్నారు. పురుగు మందుల వల్ల కలిగే సమస్యలు తగ్గుతున్నాయని చెప్పారు. ఇది భారతదేశంలో అత్యంత ప్రాధాన్యత కలిగిన విషయం అన్నారు. ఎందుకంటే, పురుగు మందుల కారణంగా అనేక అనారోగ్య సమస్యలు వస్తున్నాయని చెప్పారు. ప్రపంచ వ్యవసాయ రంగం ముందుకు సాగుతున్నపుడు.. తాము మాత్రం వెనుకబడిపోవడం అన్యాయమని అంటున్నారన్నారు. ఆహార భద్రత, రైతుల భవిష్యత్తు పరిరక్షణ కోసం శాస్త్రీయ విధానంపై ఆధారపడి నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా తెలంగాణలోని గుంటూరుపల్లి గ్రామానికి చెందిన పత్తి రైతు వెల్లంగం రెడ్డి మాట్లాడుతూ సాంకేతికత ఎప్పుడూ పురోగతికి దారి చూపుతుందన్నారు. టెలికాం రంగం 3జీ నుంచి 4జీ, 5జీ వెళ్లినట్లే, వ్యవసాయం రంగం కూడా అభివృద్ధి చెందాలన్నారు. అయినా, ఇతర పంటల విషయంలో పురోగతి నిరోధించబడుతున్నందుకు అసంతృప్తి వ్యక్తం చేశారు. బీటీ పత్తి మా జీవితాల్లో విప్లవాత్మక మార్పును తెచ్చిందన్నారు. ఆ ప్రయోజనాలను ఇతర పంటలకు కూడా కోరుకుంటున్నామన్నారు. కానీ, అభివృద్ధికి బదులుగా తప్పుడు సమాచారంతో కూడిన ప్రచారం, రాజకీయ ఆలస్యాల చక్రంలో ఇరుక్కుపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రం వికారాబాద్ జిల్లా రుద్రారం గ్రామానికి చెందిన రైతు ద్యావారి నారాయణ మాట్లాడుతూ పప్పుధాన్యాలు, చిరుధాన్యాలు, అధిక సాంద్రత కలిగిన బీటీ పత్తి సాగు చేస్తున్నామన్నారు. భారతీయ రైతులు అనిశ్చితమైన వాతావరణ మార్పులు, పురుగుల సమస్యలు, దిగుబడి మందగించడం వంటి సమస్యలతో పోరాడుతున్నారని చెప్పారు. ఇతర దేశాల్లోని రైతులు బయోటెక్నాలజీ ద్వారా పురోగమిస్తున్నారని తెలిపారు. వీరు పెంచుతున్న జీఎం పంటలు పురుగు నిరోధకత, వడదెబ్బకు తట్టుకునే లక్షణాలు, అధిక దిగుబడిని కలిగి ఉన్నాయన్నారు. వ్యవసాయ నిర్ణయాలను రైతులను అడగకుండానే తీసుకుంటున్నారన్నారు. పొలాల్లో అడుగు పెట్టని వాళ్లు మాకు ఏమి అవసరమో? నిర్ణయించడం అన్యాయం అన్నారు. రైతులు తమకు ఏమి అవసరమో నిర్ణయించుకోవాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అలయన్స్ ఫర్ అగ్రి ఇన్నోవేషన్ డైరెక్టర్ డాక్టర్ వెంకట్రామ్ వసంతవాడ మాట్లాడుతూ శాస్త్రీయ వ్యవసాయ విధానాలను అనుసరించాలని చెప్పారు. శాస్త్రపరంగా చూస్తే, బయోటెక్నాలజీ ఆధారిత పంటలు అనేక దేశాల లో సురక్షితంగా స్వీకరించబడ్డాయన్నారు. ఇవి దిగుబడిని పెంచడం, రైతుల ఆదాయాన్ని మెరుగుపరచడం, పర్యావరణ అనుకూలతను పెంచడం వంటి ప్రయోజనాలను అందిస్తున్నాయని చెప్పారు. భారతదేశం ఆహార భద్రతను, వ్యవసాయ ఉత్పాదకతను మెరుగుపరిచేందుకు నిజమైన ప్రయత్నం చేయాలంటే, ఈ సాంకేతికతను విస్మరించలేమని తెలిపారు.

ఎస్.కె.డినగర్ కాలనీలో పర్యటించిన కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి

వనస్థలిపురం,మేజర్న్యూస్ఃబిఎన్రెడ్డినగర్ డివిజన్ పరిధి ఎస్.కె.డినగర్ కాలనీలో సోమవారం కాలనీ వాసుల కోరిక మేరకు కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి పర్యటించారు. కాలనీలో చెత్త కుప్పలు పేరుకు పోతున్నాయని, వాటిని తొలగించాలని, భూగర్భ డ్రైనేజీ పైప్ లైన్, రోడ్లు, పార్కులలో చిల్డ్రన్స్ ఎక్విప్మెంట్స్, ఓపెన్జిమ్ ఏర్పాటు చేయించాలని కాలనీ వాసులు కార్పొరేటర్ను కోరారు. కాలనీలో నెలకొన్న సమస్యలను దశల వారిగా పరిష్కరించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కాలనీలలో ఎక్కడ చెత్త కుప్పలు లేకుండా ఎప్పటికపుడు చెత్తను ఎత్తి వేయించాలని శానిటేషన్ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ డిజియం రాజగోపాల్, జిహెచ్ఎమ్సి ఎఇ రాజ్కుమార్, కాలనీ ప్రధాన కార్యదర్శి సుధాకర్రెడ్డి, సోమిరెడ్డి, బిజెపి నాయకులు శ్రీధర్రావు, మహేష్గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రెడీ టు సర్వ్ ఫౌండేషన్లో వృద్ధులకు పండ్లు పంపిణీ - అన్నదానం

● పుట్టిన రోజున సేవా కార్యక్రమాలతో మానసిక ఆత్మ సంతృప్తి ● మదర్ థెరిస్సా ఛారిటబుల్ సొసైటీ అధ్యక్షులు చేపూరి శంకర్

వనస్థలిపురం,మేజర్న్యూస్ఃపుట్టిన రోజున హంగు ఆర్భాటాలతో డబ్బును వృధా చేయకుండా అనాధలు, పేదల మధ్య పుట్టినరోజు జరుపుకొని వారికి తన వంతు సహాయ సహకారాలు అందజేయడం ద్వారా మానసిక ప్రశాంతత చేకూరుతుందని మదర్ థెరిస్సా ఛారిటబుల్ సొసైటీ అధ్యక్షులు చేపూరి శంకర్ అన్నారు. సామాజిక సేవను ప్రతి ఒక్కరు బాధ్యత స్వీకరించాల్సిన అవ సరం ఉందని ఆయన ఆకాంక్షించారు. యువకుడు సందీప్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని రెడీ టు సర్వ్ ఫౌండేషన్లో వృద్ధులకు అన్నదానం చేసి పండ్లు, బ్రెడ్ పాకెట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చేపూరి శంకర్ మాట్లాడుతూ ఆహారం అందక ఎంతో మంది పేదలు అనాధలు చనిపోతున్నారని సమాజంలో ఇలాంటి పరిస్థితి రావడం బాధాకరమన్నారు. పేదలు, అనాధలను ఆదుకోవడానికి ప్రతి ఒక్కరు తన వంతు కృషి చేయాలని కోరారు. పిల్లలు, పెద్దల పుట్టిన రోజులు అనాధాశ్రమాలలో జరుపుకోవడం ద్వారా కొంత మేరకైనా పేదలను ఆదుకున్నట్లు ఉంటుందని శంకర్ పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో నిర్వాహకులు పెద్ది శంకర్, జగడం సుజాత, సామాజిక సేవకురాలు చేపూరి సునీత, చేపూరి సందీప్, మోకా వంశీ, చేపూరి సింధు తదితరులు పాల్గొన్నారు.

డా.పోడూరి శ్రీనివాస్రావు థాయిలాండ్ రికార్డులు..!

ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్న్యూస్ఃప్రముఖ చిత్రకారుడు డా.పోడూరి శ్రీనివాస్రావు(నిజాంపేట)కు థాయిలాండ్లో ప్రపంచరికార్డులు వరించాయి.రచయిత, చిత్రకారుడు, నఖచిత్రకారుడు, రివర్స్రైటింగ్ నిపుడుణుడు(మిర్రర్ఇమేజ్)...ఇలా బహుముఖ ప్రజ్ఞ పోడూరి సొంతం!. ప్రగ్యాన్ స్కోర్ మోర్ ఫౌండేషన్ -థాయిలాండ్ నిర్వహించిన వేడుకలో రికార్డులను సొంతం చేసుకున్నాడు పోడూరి. పర్యాటక సంస్థ అధినేత్రి తిప్పవాన్ ,కమ్యూనికేషన్ నిపుణురాలు చెర్రీ చేతుల మీదుగా ఈ రికార్డులను సొంతం చేసుకున్నాడు పోడూరి. వందేమాతరం ను తెలుగు,హిందీ, ఇంగ్లీషులో రివర్స్ రైటింగ్ ప్రక్రియలో రాసి రికార్డులను సాధించాడు. వివిధ రికార్డు సంస్థలు-ఛాంపియన్,ఏషియన్, సుప్రీమ్,జెమ్స్...సంస్థలు 25ప్రపంచ రికార్డులను అందించాయి.హైరేంజ్,మార్వలస్, ఇండియా, ఫేబులస్ రికార్డులను కూడా సాధించాడు.సుమన్,శ్రీకాంత్ లు ఈ రికార్డులను అందించారు.థాయిలాండ్ టాప్ ఎక్సలెన్సీ అవార్డు,ఐస్టార్ లండన్ రికార్డులను పట్టయ థాయిలాండ్లో బహుముఖ ప్రజ్ఞాశాలి డా.పోడూరి శ్రీనివాసరావుకు ప్రదానం చేసారు. తనకు ప్రపంచరికార్డులు రావడం పట్ల పోడూరి ఓ పత్రికాప్రకటనలో హర్షం వ్యక్తం చేసారు.

లింగంపల్లి ఫ్లైఓవర్కు ప్రొఫెసర్ జయశంకర్ సార్ పేరు పెట్టాలి

బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్

చందానగర్,మేజర్ న్యూస్ : త్వరలో అందుబాటులోకి రానున్న లింగంపల్లి ఫ్లైఓవర్కు తెలంగాణ సిద్ధాంత కర్త, ప్రొఫెసర్ జయశంకర్ సార్ పేరును పెట్టాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్ డిమాండ్ చేశారు. తెలంగాణ కోసం నిరంతరం శ్రమించి ఎన్నో త్యాగాలు చేసిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ అని కొనియాడారు.ప్రత్యేక రాష్ట్రం సాధించే వరకు మొక్కవోని దీక్షతో కృషి చేసారని తెలిపారు. భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిదాయకంగా నిలిచిన ప్రొఫెసర్ జయశంకర్ సార్ పేరును వెంటనే ప్రభుత్వం లింగంపల్లి ఫ్లైఓవర్కు పెట్టాలన్నారు. తెలంగాణ మహనీయులను భవిష్యత్తు తరానికి తెలిసేలా ప్రభుత్వం కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.నాడు సీఎంగా కేసీఆర్ చేసిన కృషి ఫలితంగా లింగంపల్లి ఫ్లైఓవర్ పనులు ప్రారంభం అయ్యాయని గుర్తు చేశారు. కేంద్రంను ఒప్పించి లింగంపల్లి ప్రజల ట్రాఫిక్ కష్టాలు తీర్చేందుకు ప్రయత్నం చేశారని రవీందర్ యాదవ్ అన్నారు.

ఏక్మినార్ మసీద్ను సందర్శించిన ఎమ్మెల్యే ముఠాగోపాల్

ముషీరాబాద్ డివిజన్ పటాన్బస్తీలో రంజాన్ పండుగ పురస్కరించుకుని ఏక్మినార్మసీద్లో మసీద్ సభ్యులను కలసి వారికి ఎటువంటి సమస్యలు తలెత్తకుండా డ్రైనేజ్,మంచినీరు, ట్రాఫిక్ సమస్యలు, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సంబంధిత అధికారులను ఆదేశించారు ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ .బీఆర్ఎస్ నేత ముఠాజైసింహ,స్థానిక డివిజన్ ప్రెసిడెంట్ శ్రీధర్రెడ్డి, కార్యదర్శి ఆకుల అరుణ్కుమార్, మజీద్ సభ్యులు చాంద్,శివముదిరాజ్,షాయద్ బాయ్,జావిద్ ఖాన్, పర్వేస్, ముచ్చకుర్తి ప్రభాకర్, సర్వర్ జాన్ జాఫర్, సాబీర్,సత్యనారాయణబాబు, శ్రీకాంత్యాదవ్ , టిల్లు ,మజీద్ ముస్లీం సభ్యులు పాల్గొన్నారు.

సహకార సంఘం నందు రైతులకు అందుబాటులో 440 బస్తాల యూరియా

డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు

తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : రైతు సేవా సహకార సంఘము నందు రైతులకు అందుబాటులో440 బస్తాల యూరియా ఉన్నదని డిసిసిబి డైరెక్టర్ గుడిపాడు సైదులు తెలిపినారు. ఈ సందర్భంగా అతడు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఎమ్మెల్యే మందుల సామేలు ఆదేశానుసారం ఈ సీజన్లో తుంగతుర్తి సొసైటీ నుండి 5000 యూరియా బస్తాలు ఇప్పటివరకు రైతులకు పంపిణీ చేయడం జరిగింది. తుంగతుర్తి సొసైటీ పరిధిలోని గ్రామాల రైతులందరూ సొసైటీకి వచ్చి యూరియాను తీసుకొని వెళ్లవలసిందిగా కోరుచున్నాం. యూరియా విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బంది లేదని తెలియజేస్తున్నాం సకాలంలో యూరియా రావడానికి వ్యవసాయ అధికారులతో మాట్లాడి యూరియాను ఇప్పించినందుకు తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలుకి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాం. ఈ కార్యక్రమంలో సొసైటీ కార్యదర్శి వందనపు వెంకటేశ్వర్లు, సొసైటీ సిబ్బంది యాదగిరి, మహేష్, ఉమేష్ పాల్గొన్నారు.

యాదాద్రి నరసింహుడికి విన్నపం

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : తెలంగాణ మస్కులర్ డిస్ట్రోఫీ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గం కేర్ టేకర్ కోసం లేదా కేర్ టేకర్ అలవెన్స్ కోసం పెన్షన్ పెంపుదల కోసం గత ప్రభుత్వాన్ని ఈ ప్రభుత్వాన్ని గత పది ఏళ్లుగా వేడుకుంటున్నారు కలిసిన ప్రతి ఒక్క మంత్రివర్యులకు ప్రతి ఒక్క అధికారులకు తమ గోడును విన్నవించుకున్నారు. ఈ కండరాల క్షీణత బాధితులు తనకు తానుగా ఏ పని చేసుకోలేని నిస్సాహాయస్థితిలో ఉన్న నాలుగు గోడల మధ్యనే మంచానికి వీల్ చైర్ల కు పరిమితమై జీవచ్ఛాముల బతికీడుస్తున్న అభాగ్యులు ఒకరి సహాయం లేనిది ఒక సెకండ్ అయినా గడవదు తిన లేరు పడుకోలేరు ఒకరి మీద ఆధారపడి జీవించే జీవనశైలి కాలకృత్యాలు కూడా తీర్చుకోలేని చీమకుట్టిన దోమ కుట్టిన తీసుకోలేని దమనియమైన పరిస్థితి ఇన్ని బాధలు పడుతూ కూడా మా విన్నపాన్ని పాలకులకు అధికారులకు సోషల్ మీడియా ద్వారా కూడా విన్నవించుకున్నాము. అయినా కూడా ఫలితం లేకుండా పోయింది. మన పక్క రాష్ట్రంలో కూడా తీవ్ర వైకల్యం కలిగిన దివ్యాంగులకు ప్రత్యేక సదుపాయాలు కల్పిస్తున్నారు. 15 వేల పెన్షన్ ఇస్తున్నారు. అలాంటిది తెలంగాణ ధనిక రాష్ట్రమైనప్పటికీ కూడా మాకు ఇంకా న్యాయం జరగట్లేదు అని అష్ట కష్టాలు పడి టిఎండిఏ రాష్ట్ర కార్యవర్గం యాదగిరిగుట్టకు వెళ్లి ఆ శ్రీలక్ష్మీనరసింహస్వామి నైనా మాపై దయ చూపుతాడేమోనని ఆ యాదాద్రి నరసింహస్వామి దర్శించుకొని మా విన్నపాన్ని విన్నపించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు ఆలూరి వెంకట్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు బాలకృష్ణ కత్తుల, జనరల్ సెక్రెటరీ మడపటి రవికుమార్, కోశాధికారి గట్టు వినోద్ కుమార్, సంయుక్త కార్యదర్శి సతీష్ కుమార్, సిద్దిపేట జిల్లా కోఆర్డినేటర్ రఘు, హైదరాబాద్ జిల్లా కోఆర్డినేటర్ రమేష్ యాదవ్, మనీష్, బిట్టు, కార్తీక్, సాయి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో ఇంటర్‌మీడియట్ పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు

విద్యార్థులు బాగా చదివి పరీక్షలు రాయాలి

ప్రయాణ సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలి

సూర్యాపేట జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్

సూర్యాపేట కలెక్టరేట్, మేజర్‌న్యూస్ ఃఈనెల 5వ తేదీ నుండి 25 వరకు ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు జరగనున్న ఇంటర్ పరీక్షలకు సంబంధించి అన్ని పరీక్షా కేంద్రాల వద్ద పోలీసు శాఖ అన్ని రకాల పటిష్ట భద్రతా ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద 163 బి.ఎన్.యస.ం.యస్ (144 సెక్షన్) అమలులో ఉంటుందని తెలిపారు. పరీక్ష కేంద్రాల సమీపంలో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్స్, ఇంటర్‌నెట్ సెంటర్స్, చుట్టుపక్కల లౌడ్ స్పీకర్లు మూసివేయాలన్నారు. పరీక్ష సెంటర్స్ వద్ద నుండి 500 మీటర్ల వరకు ప్రజలు గుమ్మిగూడి ఉండవద్దన్నారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు హాల్‌టికెట్ నందు పొందుపరిచిన విధముగా సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని, పరీక్షా సమయంకు ముందస్తుగా ఇంటి నుండి బయలుదేరాలని కంగారుగా వెళ్ళవద్దని, రోడ్డుపై ప్రయాణ సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థులను పరీక్షా కేంద్రాలకు తరలించే వాహనాలు మంచి కండీషన్‌లో ఉంచుకోవాలన్నారు. పరీక్ష కేంద్రంలోకి వెళ్ళె ముందు తనిఖీలు నిర్వహించే సిబ్బందికి సహకరించాలని సూచించారు. విద్యార్థులు పరీక్షా కేంద్రానికి ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు తమ వెంట తెచ్చుకోవద్దని తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదివి పరీక్షలు బాగా రాయాలని, అవకతవకలకు పాల్పడవద్దని కోరారు. ప్రతి ఒక్కరూ బాగా రాయాలని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

ఘనంగా ఏఎంసీ చైర్మన్

తీగల గిరిధర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి పుట్టినరోజు వేడుకను కాంగ్రెస్ కార్యకర్తల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించినారు. ఈ సందర్భంగా అతనితో కేక్ కట్ చేయించి సాలువాలతో సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపినారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు చిప్పలపల్లి యాదగిరి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, బిఎన్, మాజీ కౌన్సిలర్ నిమ్మల వెంకన్న, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పసుల అశోక్ యాదవ్, సాబాది వాసుదేవ రెడ్డి, కలకొట్ల మల్లేష్, మంగళపెల్లి నాగరాజు, అందె పరశురామ్, మూడ్ మోహన్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ రిజర్వేషన్లను ఏబిసిడిలుగా వర్గీకరించాలి

చివ్వెంల, మేజర్‌న్యూస్ ఃమండల పరిధిలోని నెమ్మికల్ గ్రామంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మేడి కృష్ణ మాదిగ అధ్యక్షతన డప్పుల ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు యాతాకుల రాజన్న మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు చింత వినయ్ మాదిగ హాజరై మాట్లాడుతూ మానవతా ఉద్యమాల పితామహుడు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ నాయకత్వంలో గత 30 సంవత్సరాలుగా అలుపెరగని పోరాటం చేస్తూ బడుగు బలహీన వర్గాలకు పీడిత వర్గాలకు అండగా నిలిచి అనేక ఫలితాలు సాధించిన చరిత్ర ఉందన్నారు. అదేవిధంగా ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు అనుగుణంగా తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియమించిన జస్టిస్ సమీమ్ అక్తర్ కమీషన్ నివేదికలో లోపాలు ఉన్నాయన్నారు. వాటిని సవరించి ఎస్సీ రిజర్వేషన్లను నాలుగు భాగాలుగా ఏబిసిడిలుగా వర్గీకరించాలని, మాదిగ ఉపకులాలకు 11 శాతం వాటా కల్పించాలని, అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో మాదిగ ఎమ్మెల్యేలకు రెండు మంత్రి పదువులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు చింతలపాటి చిన్నశ్రీరాములు మాదిగ, కళానేతలు గంట బిక్షపతి మాదిగ, యాతాకుల ప్రవీణ్ మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ములకలపల్లి మల్లేష్ మాదిగ, మారేపల్లి జగన్ మాదిగ, బొడ్డు విజయ్ మాదిగ, చింత మధు మాదిగ, బొల్లెపాక మహేష్ మాదిగ, ఎడవెల్లి కార్తీక్ మాదిగ, బోలెపాక చిరంజీవి మాదిగ, బోలెపాక మూతి లింగయ్య మాదిగ, డప్పు మంగయ్య మాదిగ, ఎల్లయ్య మాదిగ, సూరారపు నాగయ్య మాదిగ, వెంకన్న మాదిగ, పిడమర్తి వెంకటేష్ మాదిగ, బొల్లెపాక మధు మాదిగ, కొండ రవి మాదిగ, మచ్చ సురేష్ మాదిగ, నవిలె వెంకటేష్ మాదిగ, ఎడవెల్లి పండు మాదిగ, సూరి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే పోరాడుతాము

నేరేడుచర్ల,మేజర్‌న్యూస్ఃనిరుద్యోగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే రాష్ట్ర ప్రభుత్వంపై పోరాడతామని, యువత రాజకీయాలకు ఆకర్షితులు కావాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) జిల్లా అధ్యక్షులు చిలకరాజు శ్రీను అన్నారు. మంగళవారం పట్టణంలో జరిగిన ఏఐవైఎఫ్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేటి యువత రాజకీయాల్లోకి రావాలని, ప్రజాప్రతి నిధులుగా యువరక్తం అవసరం ఉందన్నారు. దేశంలో కులాలు, మతాలు, ప్రాంతాల పేరుతో విభజన రాజకీయాలకు తెరలేపుతున్నారని, ఈ తరుణంలో యువత కులాలు,మతాలకు అతీతంగా ఐక్యమత్యంగా ఉండాలన్నారు. ధన రాజకీయాలను భూస్థాపితం చేస్తూ సమసమాజన స్థాపన కోసం కృషి చేయాలన్నారు. కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని 2023 అసెంబ్లీ ఎన్నికల్లో హామీ ఇచ్చిందన్నారు. ఏడాదిలో 55,143 ఉద్యోగాలను మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం భర్తీ చేసిందన్నారు.రాష్ట్రంలో 1,91,126 పోస్టులు ఖాళీగా ఉన్నాయని పీఆర్సీ కమిటీ నివేదిక ఇచ్చిందన్నారు. రాష్ట్రంలో గతంలో బిఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేదన్నారు. పాలకులు అనుసరిస్తున్న తీరుపై నిరుద్యోగుల్లో తీవ్ర అసంతృప్తి ఉందన్నారు. సమావేశంలో ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్షులు పెరిక భరత్, ధూపాటి అనిల్,వినయ్,జయంత్ పాల్గొన్నారు.